


# విజయభాను




విశాఖపట్నం, మంగళవారం 12-02-2019 | VIJAYABHANU DAILY VISAKHAPATNAM EDITION | సంపుటి : 42 సంచిక : 131 పేజీలు : 8 వెల : 1 రూపాయి

## రెండో అతిపెద్ద ఆర్థిక వ్యవస్థగా భారత్!

### 2030 కల్లా సాధ్యమని ప్రధాని విశ్వాసం

### పెట్రోటెక్ ప్రారంభోత్సవ సభలో మోదీ



గ్రేటర్ నోయిడా: భారత్ ప్రపంచంలోనే అత్యంత వేగంగా వృద్ధి చెందుతోన్న ఆర్థిక తరువాయి 2లో..

## కుల వివక్షను రూపుమాపాలి

- కుల, వర్గ రహిత సమాజ నిర్మాణానికి ప్రతి ఒక్కరూ కృషి చేయాలి
- కేంద్ర మంత్రి నితిన్ గడ్కరీ



పూణె: దేశంలో కుల వివక్షను రూపు తరువాయి 2లో..

# ధర్మ 'దీక్ష' సక్సెస్

- మూడు రోజుల్లో ఏ సంగతి తేల్చి చెప్పాలి
- సంఘీభావాన్ని ప్రకటించిన జాతీయ నేతలు
- నమ్మడం తప్పుకాదు.. కానీ, మోసం చేయడం తప్పు
- రాష్ట్ర హక్కుల సాధనకు పట్టుదలతో పోరాటం చేస్తా
- ఢిల్లీలో ముగిసిన చంద్రబాబు ధర్మపోరాట దీక్ష



దిల్లీ: విభజన హామీలు నెరవేర్చాలంటూ దిల్లీలో తెదేపా అధినేత, ఏపీ సీఎం చంద్రబాబు చేపట్టిన ధర్మపోరాట దీక్ష ముగిసింది. జేడీఎస్ అధినేత, మాజీ ప్రధాని దేవెగౌడ, నేషనల్ కాన్ఫరెన్స్ అధ్యక్షుడు ఫరూక్ అబ్దుల్లా నిమ్మరసం ఇచ్చి చంద్రబాబుతో దీక్ష విరమింపజేశారు. ఈ ఉదయం 8 గంటల నుంచి రాత్రి 8 గంటల వరకు 12 గంటల పాటు దీక్ష కొనసాగింది. ఈ దీక్షా వేదిక వద్దకు వివిధ జాతీయ పార్టీల నేతలు వచ్చి తమ సంఘీభావాన్ని ప్రకటించారు. కాంగ్రెస్ అధ్యక్షుడు రాహుల్‌గాంధీ, మాజీ ప్రధాని మన్మోహన్‌సింగ్, ఎన్సీపీ అధ్యక్షుడు శరద్‌పవార్, లోక్‌తాంత్రిక్ జనతాదళ్ అధ్యక్షుడు శరద్‌యాదవ్, ఎస్పీ వ్యవస్థాపకుడు ములాయం సింగ్ యాదవ్, దిల్లీ సీఎం అరవింద్ కేజ్రీవాల్ తదితరులు చంద్రబాబు పోరాటానికి మద్దతు తెలిపారు.

**మోదీని మించిన నటుడు మరొకరు లేరు**

**చంద్రబాబు**

న్యాయమైన కోర్కెల సాధన కోసమే తామంతా దిల్లీకి వచ్చామని తెదేపా అధినేత, ఏపీ సీఎం చంద్రబాబు అన్నారు. దిల్లీలోని ఏపీ భవన్ వద్ద చేపట్టిన ధర్మపోరాట దీక్షలో ఆయన ముగింపు ప్రసంగం చేశారు. ఈ దీక్షకు ప్రధాని మోదీ అండ్ కో తప్ప దేశమంతా సంఘీభావం ప్రకటించిందని చంద్రబాబు అన్నారు. దీక్షకు మద్దతు తెలిపిన అందరికీ ఐదు కోట్ల ప్రజల తరఫున ధన్యవాదాలు తెలుపుతున్నట్లు చెప్పారు. ఏపీకి ప్రత్యేక హోదా కోసం ప్రజాసంఘాలు, ఉద్యోగ సంఘాలు పోరాడాయన్నారు. అమరావతిలో భారీ స్థాయిలో ధర్మపోరాటం చేయబోతున్నామని చంద్రబాబు వివరించారు. రేపు రాష్ట్రపతిని కలిసి ఏపీ డిమాండ్లు తెలియజేస్తామని సీఎం తెలిపారు. తరువాయి 7లో..



### చంద్రబాబు కట్టే రాజధాని

## బాహుబలి సెట్టింగులే..!

అనంతపురం: ఏపీ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడిపై వైఎస్సార్ సీపీ అధ్యక్షుడు వైఎస్ జగన్ మోహన్‌రెడ్డి నిప్పులు చెరిగారు. చంద్రబాబు అవినీతి పాలనవల్ల నాలుగేళ్లు ప్రజలు ఎన్నో కష్టాలు పడ్డారని.. అధికారంలోకి రాగానే మీ అందరి కష్టాలు తీరుస్తానని జగన్ చెప్పారు. ఓటరు జాబితా నుంచి వైసీపీకి అనుకూలంగా ఉన్న ఓటర్లను తొలగిస్తున్నారని జగన్ ఆరోపించారు. 39 లక్షల మందికి రెండు ఓట్లు ఉన్నాయి. అందుకే ఓటర్ లిస్ట్‌ను అందరూ సరి చూసుకోవాలని వైసీపీ సమరశంఖారావ సభలో జగన్ పేర్కొన్నారు.

సభలో జగన్ మాట్లాడుతూ.. రాక్షసులతో మనం యుద్ధం చేస్తున్నాం. రాష్ట్రంలో 59 లక్షల దొంగ ఓట్లు ఉన్నాయి. చంద్రబాబు చెప్పని అబద్ధం లేదు.. చేయని డ్రామా లేదు. చంద్రబాబు చేతిలో మరోసారి మోసపోవద్దు. ఐదేళ్లలో 1250 మందిపై అక్రమ కేసులు పెట్టారు. అధికారంలోకి రాగానే అక్రమ కేసులు ఎత్తివేస్తాం. అవినీతిలేని స్వచ్ఛమైన పాలన ప్రతి ఒక్కరికీ అందాలి. మూడు నెలలోపే ఎన్నికలు జరగనున్నాయి.

వైసీపీని అధికారంలోకి తెచ్చే బాధ్యత మీ అందరిపై ఉంది. చంద్రబాబు డబ్బుల మూటలు ఇళ్లకు పంపిస్తున్నారు. చంద్రబాబు ఇచ్చే మూడు వేలకు మోసపోవద్దని ప్రజలకు చెప్పండి. అమ్మ ఒడి, అన్న చేయూత కార్యక్రమాలు తీసుకువస్తాం. అధికారంలోకి వచ్చాక పింఛన్ రూ.3వేలకు పెంచుతాం. చేయూత అనే పథకం ద్వారా ప్రతీ ఎస్సీ, ఎస్టీ, బీసీల్కు 4 దఫాలుగా 75 వేల రూపాయలు ఇస్తాం. 45ఏండ్లు నిండితే చాలు నాలుగు విడతలుగా రూ.75వేలు ఇస్తాం. పిల్లల్ని బడికి పంపిస్తే అమ్మ ఒడి ద్వారా 15 వేల రూపాయలు ఇస్తాం. పొదుపు సంఘాల్లో అక్కాచెల్లెళ్ల రుణాలు 4 దఫాలుగా మాఫీ చేస్తాం. చంద్రబాబు ఇచ్చే చిల్లర డబ్బులకు లొంగిపోకండి. టీడీపీ అక్రమాలకు పాల్పడితే ఈసీకి ఫిర్యాదు చేయండి.

చంద్రబాబు ఐదేళ్ల పాలన మూడు సినిమాలతో సమానం అని జగన్ అన్నారు. 2014 ఎన్నికల్లో చంద్రబాబు ఎన్నో డైలాగులు తరువాయి 2లో..

### మార్చి 18నుంచి

## టెన్త్ పరీక్షలు

అమరావతి: ఆంధ్రప్రదేశ్‌లో పదవ తరగతి పరీక్షకు షెడ్యూల్‌ను మంత్రి గంటా శ్రీనివాసరావు సోమవారం విడుదల చేశారు. ఈ సందర్భంగా మంత్రి గంటా మాట్లాడుతూ ఈ పరీక్షలకు మొత్తం 6.10 లక్షల మంది దరఖాస్తు చేసుకున్నారని తెలిపారు. ఈ నెల 7వ తేదీ లోపు దరఖాస్తు చేసుకునే అవకాశం కల్పిస్తున్నట్లు ప్రకటించారు. మార్చి 18 నుంచి ఏప్రిల్ 2 వరకు ఈ పరీక్షలు నిర్వహించబడునని మంత్రి తెలియజేశారు.

పరీక్షలకు హాజరయ్యే విద్యార్థులకు అన్ని ఏర్పాట్లు పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. నెల రోజుల్లో ఫలితాలను విడుదల చేస్తామని మంత్రి ప్రకటించారు.

## శ్రీవారి ఆలయంలో రథసప్తమికి సర్వం సిద్ధం

తిరుమల: శ్రీవారి ఆలయంలో మంగళవారం రథసప్తమి పర్వదినం నిర్వహణకు సర్వం సిద్ధమైంది. శ్రీవారి ఆలయంతోపాటు అన్నప్రసాదం, నిఘా మరియు భద్రత, ఇంజినీరింగ్, ఉద్యానవన తదితర విభాగాలు ఏర్పాట్లు పూర్తి చేశాయి. సప్త వాహనాలపై స్వామివారి వైభవాన్ని తిలకించేందుకు పెద్ద సంఖ్యలో భక్తులు విచ్చేయనుండడంతో అందుకు తగ్గట్టు టీటీడీ ఏర్పాట్లు చేపట్టింది. శ్రీవారి ఆలయంలో తెల్లవారుజామున కైంకర్యాలు పూర్తయిన తరువాత ఉదయం 4.30 గంటలకు శ్రీమలయప్ప స్వామివారు ఆలయం నుండి వాహనమండపానికి వేంచేపు చేస్తారు. అక్కడ విశేష సమర్పణ చేపడతారు.

**సూర్యప్రభ వాహనం**

ఉదయం 5.30 గంటలకు సూర్యప్రభ వాహనసేవ మొదలవుతుంది. అక్కడినుంచి ఆలయ వాయువ్య దిక్కుకు చేరుకోగానే సూర్యోదయాన భానుడి తొలికిరణాలు శ్రీ మలయప్పస్వామివారి పాదాలను స్పృశిస్తాయి. ఈ తరువాయి 2లో..








# దశాబ్ద కాలం నాటి డ్రైనేజీ సమస్య పరిష్కారం



మాట్లాడుతున్న చింతకాయల విజయ్

నర్సీపట్నం : నర్సీపట్నం మున్సిపాలిటీలోని 22 వార్డులో పెద్దచెరువు నుండి బంతువీధి, వెంకు నాయుడుపేట మీదుగా పురాతనమైన కాలువ ఇరిగేషన్ కాలువ సమస్య అయ్యన్న యువసేన అధ్యక్షులు చింతకాయల విజయ్ పరిష్కార మార్గం చూపారు. ఇటీవల ఇంటింటికి తెలుగు దేశం కార్యక్రమంలో ఇక్కడి ప్రజలు ఈ సమస్యను విజయ్‌కు తెలిపారు. దీంతో స్పందించిన విజయ్ మంత్రి అయ్యన్న దృష్టికి తీసుకువెళ్లి కాలువ పనులకు రూ.40లక్షలు మంజూరు చేయించారు. కాగా సోమవారం మంత్రి సతీమణి చింతకాయల పద్మావతి, విజయ్‌లు ఈ పనులకు శంకుస్థాపన చేశారు. అనంతరం విజయ్ మాట్లాడుతూ ఇంటింటికి తెలుగుదేశం కార్యక్రమం వచ్చినప్పుడు ఈ వార్డు ప్రజలు ఈ సమస్యను తీర్చాలని కోరారని, దీంతో మంత్రి అయ్యన్న దృష్టికి తీసుకువెళ్లి నిధులు మంజూరు చేయించామన్నారు. ఇంటింటికి తెలుగుదేశం కార్యక్రమంలో వచ్చిన సమస్యలను పరిష్కరిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కౌన్సిలర్లు, నాయకులు, ప్రజలు పాల్గొన్నారు.

# ప్రజల నోటిలో మట్టి కొట్టిన మోడీ

## విశాఖ జిల్లా రూరల్ టీడీపీ ప్రధాన కార్యదర్శి బుద్ధ నాగ జగదీష్



అనకాపల్లి : అనకాపల్లి రాష్టానికి ప్రత్యేక హెూదా విషయంలో విశాఖ రైల్వే జోన్ విషయంలో ప్రధాని మోడీ చేసిన ద్రోహాన్ని ఆంధ్రులు ఎప్పటికీ మరచిపోరాని, మోడీ తన స్థాయి మరచి చంద్రబాబుపై దిగజారుడు నిందారోపణలు చేసారని విశాఖ జిల్లా రూరల్ టీడీపీ ప్రధాన కార్యదర్శి బుద్ధ నాగ జగదీష్ విలేఖర్ల సమావేశంలో ఆరోపించారు. ప్రధానమంత్రి నరేంద్రమోదీకి ఎలాంటి బంధాలు లేవని, అసలు ఆయనకు కుటుంబ వ్యవస్థపై గౌరవమే లేదని అన్నారు. ట్రిపుల్ తలాక్ చెల్లదని తెలిసే చట్టాన్ని తీసుకొచ్చారని మండిపడ్డారు. మోదీ గురివింద చందంగా వ్యవహరిస్తున్నారని విమర్శించారు. తాము వ్యక్తిగత జీవితాలను వదులుకొని రాష్ట్రాభివృద్ధి కోసం పనిచేస్తున్నామని, రాష్ట్రానికి రావాల్సిన డబ్బును రాబట్టి తీరుతామని నాగజగదీష్ స్పష్టం చేశారు. ఏపీకి ఎంతో చేశామని ప్రధానమంత్రి నరేంద్రమోదీ గుంటూరులో చెప్పిన లెక్కలపై మాట్లాడుతూ ఆనాడు లోటు బడ్జెట్‌లో ఉన్న ఏపీ ప్రయోజనాల కోసమే బీజేపీతో పొత్తు పెట్టుకున్నామని వివరణ ఇచ్చారు. ఆనాడు బీజేపీతో పొత్తు పెట్టుకోకపోయి ఉంటే మరో 15 సీట్లు గెలిచేవాళ్లమని అన్నారు. ఏపీకి రూ. 3 లక్షల కోట్లు ఇచ్చామని మోదీ చెబుతున్నారని, ఎక్కడ ఇచ్చారు? దేనికి ఇచ్చారని ప్రశ్నించారు. పెత్తందారీ వ్యవస్థను టీడీపీ ఉపేక్షించదన్నారు. ఎదురు ప్రశ్నిస్తే ఐటీ, ఈడీలతో దాడులు చేస్తున్నారని జగదీష్ మండిపడ్డారు. బీజేపీ సభకు మనుషులు రారు కాబట్టి.. వైసీపీ నేతలు జనసమీకరణ చేశారని విమర్శించారు. కేంద్రం ఎలాంటి దాడులు చేసినా తాము భయపడేది లేదని, జగన్ భయపడుతారన్నారు. రాజధానికి డబ్బులు ఇవ్వరని, పోలవరానికి ఇంకా రూ. 4 వేల కోట్లు ఇవ్వాల్సి ఉందని, వెనుకబడిన ప్రాంతాలకు రూ. 24 వేల కోట్లు ఇవ్వాలని జగదీష్ తెలిపారు. వెనుకబడిన ప్రాంతాలకు డబ్బు ఇచ్చినట్లే ఇచ్చి తిరిగి తీసుకున్నారని ఆరోపించారు. తాము మోదీకి ఊడిగం చేయడం లేదు కాబట్టే నిధులు ఇవ్వడం లేదని ఆయన మండిపడ్డారు. ఊడిగం చేయడానికి తాము కేంద్రానికి బానిసలం కాదన్నారు. చంద్రబాబుపై నమ్మకంతో రైతులు రాజధాని నిర్మాణానికి భూములు ఇచ్చారని మోడీ రెండు కుండలతో మట్టీనీళ్ళు ఇచ్చారని స్పష్టం చేశారు. రైతులకు ఉన్న స్ఫూర్తి ఈ ప్రధానికి లేదని ఎద్దేవా చేశారు. గతంలో బాబుపై మోదీకి ఉన్న నమ్మకం ఇప్పుడు ఏమైందని జగదీష్ ప్రశ్నించారు. ఇవ్వడం చేతకాక టీడీపీని విమర్శిస్తున్నారని అన్నారు. విభజన హామీలను ఎందుకు అమలు చేయలేకపోయారని, మోదీని సూటిగా ప్రశ్నించారు. మన గడ్డపైకి వచ్చిన ప్రధాని అసత్యాలు చెబుతున్నారని మండిపడ్డారు. మోదీ ఒక ప్రచార ప్రధాన మంత్రి అని అన్నారు.

రాష్ట్రాన్ని దోచుకోవడానికి మోదీ ప్రయత్నిస్తున్నారని, మన గ్యాస్‌ని ఇతర ప్రాంతాలకు తరలిస్తున్నారని ఆరోపించారు. నోట్ల రద్దు వల్ల ఎవరికైనా లాభం జరిగిందా? అని ప్రశ్నించారు. నోట్ల రద్దు పిచ్చి తుగ్లక్ చర్యగా జగదీష్ అభివర్ణించారు.

ప్రతిపక్ష నేత జగన్ తన కేసులకు భయపడి మోడీ ఇంత అన్యాయం చేస్తున్నా మాటాడకుండా లోటస్ పాండ్ లో పడుకున్నాడని నాగజగదీష్ విమర్శించారు.

# జనాదరణ పొందుతున్న జనసేన పార్టీ



ములగాడ: పారిశ్రామిక ప్రాంతం 47 వార్డు పరిధిలో జింకు కర్మాగార గేటు వద్ద ప్రాంత వాసి బహుముఖ విద్యావంతుడైన పిలా రామకృష్ణ జనసేన పార్టీ లోకి అడుగు పెట్టి జనసేన దండుతో పార్టీ నూతన కార్యాలయాన్ని అదేవిధంగా జనసేన జెండా ఆవిష్కరణ చేపట్టారు ఈ కార్యక్రమానికి జనసేన పార్టీ జిల్లా నాయకులు కోన తాతారావు పశ్చిమ నియోజకవర్గ నాయకులు పి వి సురేష్ పాల్గొని ముందుగా జనసేన జెండాను ఆవిష్కరించి నూతన కార్యాలయాన్ని ఆయన చేతుల మీద ప్రారంభించారు అనంతరం జిల్లా నాయకుడు కోన తాతా రావు మాట్లాడుతూ జనసేన పార్టీలో చేరేందుకు యువత మరింత ఆసక్తి చూపుతోందని ఈ కోవా లోనే స్థానికంగా నివాసం ఉంటున్న విద్యావంతుడైన పిలా రామకృష్ణ తన తండ్రి రాజకీయ అనుభవాలను జీర్ణించుకొని ప్రజా సేవ చేయాలనే ఒక మంచి ఉద్దేశంతో యువతను మరింత ముందుకు తీసుకుని వెళ్లే ప్రయత్నాలు చేస్తున్నారని సత్త గల వ్యక్తిని అన్నారు అదేవిధంగా పి.వి సురేష్ మాట్లాడుతూ ప్రస్తుత రాజకీయ పరిస్థితులను ప్రశ్నించే వ్యక్తి ఒక్క పవన్ కళ్యాణ్ నని వారి ఆసియాలోనే రామకృష్ణ నడిచి పార్టీ బలోపేతానికి మరింత కృషి చేయాలని ఆయన కోరారు అనంతరం పిలా రామకృష్ణ మాట్లాడుతూ పార్టీ సీనియర్ నాయకులు చెప్పిన మాటలను దృష్టిలో ఉంచుకొని పార్టీని మరింత ముందుకు సాగేలా ప్రయత్నాలు చేసి పార్టీ జండా అమరావతిలో ఎగిరే వేసే విధంగా యువత ముందుకు రావాలని ఆయన కోరారు అనంతరం జనసేన సైనికులు కొండవాలు ప్రాంతాల్లో మీదగా బైక్ ర్యాలీ నిర్వహిస్తూ నగరానికి చేరుకున్నారు ఈ ర్యాలీ లో జై జనసేన అంటూ నినాదాలు చేశారు ఈ కార్యక్రమంలో పిలా కొండయ్య నాయుడు రాజు లక్ష్మీనారాయణ అర్జున్ భారీ ఎత్తున జనసేన సైనికులు పాల్గొన్నారు



# కలిగొట్ల స్నిగ్ధ శ్రీదేవి ఆధ్వర్యంలో రక్తదాన శిబిరం



భీమునిపట్నం : స్థానిక చిన్నబజార్ డచ్ రోడ్డులో కలిగొట్ల స్నిగ్ధ శ్రీదేవి ఫౌండేషన్ చైర్మన్ కమ్ మేనేజింగ్ ట్రస్టీ కలిగొట్ల శ్రీరామ చంద్రమూర్తి ఆధ్వర్యంలో రక్తదాన శిబిరం ను భీమిలి సి.ఐ వెంకట నారాయణ ప్రారంభించారు. ఉదయం 9గంటలనుంచి మధ్యాహ్నం 12వరకూ నిర్వహించిన ఈ కార్యక్రమంలో సుమారు ఏభై మంది యువకులు రక్తదానం చేసారు. విశాఖ ఏ.ఎస్.రాజా బ్లడ్ బ్యాంకు డాక్టర్ కిరణ్, కోఆర్డినేటర్ రవి.శంకర్ సిబ్బంది రక్తాన్ని సేకరించారు.

# భీమిలిలో టీడీపీ నాయకులు నిరాహారదీక్ష



భీమునిపట్నం : కేంద్ర ప్రభుత్వ నిరంకుశ పాలన, తెలుగు రాష్ట్రమైన ఆంధ్రప్రదేశ్ కి దేశ ప్రధాని నరేంద్ర మోడీ చేస్తున్న తీవ్రమైన అన్యాయానికి, మరియు ఆంధ్రప్రదేశ్ కి ప్రత్యేక హెూదా అమలు, విభజన చట్టంలో చేసిన హామీలను నెరవేర్చాలని సోమవారం ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు కేంద్ర ప్రభుత్వ పెద్దలకు బుద్ధి చెప్పే విధంగా ఢిల్లీలో "ధర్మపోరాట దీక్ష" చేస్తున్నారు. దానికి సంఘీభావంగా భీమిలి పాత బస్టాండ్ వద్ద డివిజన్ టీడీపీ ఆధ్వర్యంలో టీడీపీ నాయకులు నలుపు రంగు చొక్కాలు ధరించి నిరాహారదీక్ష నిర్వహించారు. ఈ కార్యక్రమానికీ నియోజకవర్గ ఇన చార్జ్ చిక్కాల విజయ్ బాబు ముఖ్య అతిథిగా హాజరు అయ్యారు ఈ సందర్భంగా చిక్కాల విజయ్ బాబు మాట్లాడుతూ. దేశానికి ప్రధానిగా ఉన్న వ్యక్తి అన్ని రాష్ట్రాలను సమానంగా చూడవలసింది పోయి, చంద్రబాబు నాయుడు మీద వ్యక్తిగత కక్షతో రాష్టానికి తీవ్రమైన అన్యాయం చేస్తున్నారని, ఇలాంటి ప్రధానిని ఈ దేశ ప్రజలు ఇంతవరకు ఎప్పుడూ చూడలేదని అన్నారు.భీమిలి డివిజన్ అద్యక్షులు గంటా నూకరాజు మాట్లాడుతూ. 2014లో ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ప్రమాణ స్వీకారం చేసిననాటికి ఆంధ్రప్రదేశ్ రాష్టానికి 16వేల కోట్లరూపాయలు లోటు బడ్జెట్ ఉందని, అయితే కొత్త రాష్ట్రం రాజధాని లేదు, సచివాలయం లేదు, ముఖ్యంగా ముఖ్యమంత్రి కూర్చోవడానికి కుర్చీ కూడా లేని సమయంలో దేశంలో ఉన్న కేంద్ర ప్రభుత్వం తో కలసి పనిచేస్తే రాష్ట్రం వేరంగా అభివృద్ధి చెందుతుందని నమ్మి నరేంద్రమోదీ తో కలిసారని, కానీ కేంద్ర ప్రభుత్వం ఆంధ్రప్రదేశ్ కి నిధులిస్తే ఎక్కడ గుజరాత్ కంటే వేరంగా అభివ ృద్ధి చెందుతుందని భయపడిన మోడీ నిధులివ్వకుండా తీవ్రమైన అన్యాయం చేశారని అన్నారు. ప్రత్యేక హెూదా ఇవ్వలేదు, విభజన హామీలు నెరవేర్చగ పోగా నిధులు కూడా ఇవ్వకుండా డబుల్ గేమ్ ఆడుతున్నారని .ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అనుభవశాలి, కష్టపడే తత్వం ఉన్నవ్యక్తి అని 5కోట్ల ఆంధ్రులకు కేంద్రం సహకరించకపోయినా సంక్షేమ పథకాలు అమలు, అభివృద్ధిని రెండింటిని సమానంగా చేస్తూ ప్రజల మన్ననలు పొందారని, అందుకే ప్రధానమంత్రి కి భయం పట్టుకుందని, గంటా.నూకరాజు తెలియజేసారు. కొన్నివేల కోట్లు ఖర్చు అవుతున్న పోలవరం ప్రాజెక్టుకి కేవలం 15 వందల కోట్లు ఇచ్చి మొత్తం ఖర్చు అంతా కేంద్రమే భరిస్తుందని నరేంద్రమోదీ చెప్పడం విడ్డూరమని అన్నారు.

ఈ కార్యక్రమంలో భీమిలి ఎం.పి.పి యరబాల కృష్ణ వేణి అనిల్ ప్రసాద్ , జెడ్పీటీసీ సరగడ అప్పా రావు భీమిలి మండల పార్టీ అద్యక్షులు డి.ఏ.యన్ రాజు, తగరపువలస పార్టీ అద్యక్షులు కొప్పల రమేష్, తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు గాడు అప్పలనాయుడు, గొలగాని నరేంద్రకుమార్, రాష్ట్ర విశ్వకర్మ విశ్వ బ్రాహ్మణ ఉపాధ్యక్షురాలు గోడి అరుణ, మైలపల్లి షణ్ముఖరావు, రవ్వ వెంకటరావు, కాసరపు నాగరాజు, పెంటపల్లి యోగీశ్వరావు, గిడుతూరి శ్రీనివాసరావు, మారోజు సంజీవ కుమార్, కనకల అప్పలనాయుడు, ఊళ్ళ దుర్గారావు, , కొక్కిరి అప్పన్న, సంకురు బోతు జోగారావు, రాకోతు నర్సింగరావు, కంచెర్ల కామేష్, గూడుపు రాజు, మురళి, చురకల రమణ, అప్పికొండ నూకరాజు, అప్పికొండ అప్పలనాయుడు, వి.పోతు రాజు, కె.వి. కృష్ణారావు మాస్టర్, దాసరి వేణుగోపాల్ తదితరులు పాల్గొన్నారు.

మొదటి పేజీ తరువాయి

## రెండో అతిపెద్ద ఆర్థిక వ్యవస్థగా భారత్!

వ్యవస్థని, 2030 నాటికి ప్రపంచంలో రెండో స్థానంలో ఉండనుందని సోమవారం ప్రధాని నరేంద్ర మోదీ ఆశాభావం వ్యక్తం చేశారు. అంతర్జాతీయంగా తీవ్ర ఒడుదొడుకులు ఎదురవుతున్నా, వాటిని తట్టుకొని భారత్ ముందుకెళ్తోందని వెల్లడించారు. అంతర్జాతీయ సంస్థలైన ఐఎంఎఫ్, ప్రపంచ బ్యాంకు ఇదే విషయాన్ని వెల్లడిస్తున్నాయని తెలిపారు. పెట్రోటెక్ ప్రారంభోత్సవ కార్యక్రమంలో ఆయన ఈ వ్యాఖ్యలు చేశారు. పెట్రోలియం అండ్ సహజవాయు మంత్రిత్వ శాఖ ఆధ్వర్యంలో 13వ అంతర్జాతీయ సదస్సు మొదలైంది. ఈ సదస్సు ఫిబ్రవరి 10 నుంచి 12 వరకు జరగనుంది.

స్టాండర్డ్ చార్టెర్డ్ నివేదిక ప్రకారం..యూఎస్‌ను వెనక్కి నెట్టి 2030 కల్లా భారత్ రెండో అతిపెద్ద ఆర్థిక వ్యవస్థగా నిలవనుందని, చైనా ఆర్థిక వ్యవస్థ మొదటి స్థానాన్ని ఆక్రమించనుందని వివరించింది. యూఎస్ మూడో స్థానానికి పరిమితం కానుందని పేర్కొంది. ప్రస్తుతం భారత్ ఆరోస్థానంలో ఉంది. తాజాగా వెలువడిన నివేదిక ప్రకారం 2030 నాటికి రెండో స్థానాన్ని ఆక్రమించనుంది అని ప్రధాని ఆశాభావం వ్యక్తం చేశారు. వినియోగదారులు, ఉత్పత్తిదారుల ప్రయోజనాల్లో సమతుల్యతను పాటించాలంటే ఇద్దరికి అనుకూలంగా ఉండేలా ధరలను నిర్ణయించాలని, చమురు, గ్యాస్ మార్కెట్లలో పారదర్శకత తీసుకురావాలన్నారు. ముడిచమురు, పెట్రోలియం ధరల్లో హెచ్చుతగ్గులను దృష్టిలో పెట్టుకొని ఈ సూచనలు చేశారు.

రిఫైనింగ్ సామర్థ్యంలో భారత్ నాలుగో స్థానంలో ఉంది. 2030 కల్లా అది 200 మిలియన్ మెట్రిక్ టన్నులకు పెరగనుంది. గత సంవత్సరం జాతీయ బయో ఇంధన చట్టాన్ని తీసుకువచ్చాం. రెండో తరం బయో ఇంధన రిఫైనరీలను 11 రాష్ట్రాల్లో ఏర్పాటు చేస్తున్నాం. ఎనర్జీ యాక్సెస్, ఎఫీషియన్సీ, సస్టైనబిలిటీ, సెక్యూరిటీ భారత్‌కు నాలుగు స్తంభాలుగా ఉంటాయని 2016లో జరిగిన పెట్రోటెక్ కార్యక్రమంలో వెల్లడించాను అని ప్రధాని మోదీ ఈ సందర్భంగా గుర్తు చేశారు.

## కుల వివక్షను రూపుమాపాలి

మాపాలని కేంద్ర మంత్రి నితిన్ గడ్కరీ పిలుపునిచ్చారు. ఎవరైనా కులం గురించి మాట్లాడితే వారిని కొడతానని హెచ్చరించానని.. అందుకే తాను ప్రాతినిథ్యం వహిస్తున్న నాగ్‌పూర్ ప్రాంతంలో ఎవరూ కులం గురించి మాట్లాడరని తెలిపారు. పుణెలో జరిగిన కార్యకర్తల సమావేశంలో పాల్గొన్న ఆయన ఈ మేరకు వ్యాఖ్యానించారు. ఇప్పటి వరకు ఎన్ని కులాలు ఉన్నాయో కూడా తనకు తెలియదన్నారు. కుల, వర్గ రహిత సమాజ నిర్మాణానికి ప్రతి ఒక్కరూ క ృషి చేయాలని కోరారు. ప్రజల మధ్య వ్యత్యాసాలను రూపుమాపడానికి ప్రతి ఒక్కరూ కృషి చేయాలన్నారు. పేదలకు సాయం చేయాలని.. అది దేవుడికి సేవ చేయడంతో సమానమని ఆయన అభిప్రాయపడ్డారు. గతంలో ముంబయిలో జరిగిన ఓ కార్యక్రమంలో మాట్లాడుతూ.. నెరవేర్చలేని హామీలు ఇవ్వడం తగదని, అలాంటి వారిని ప్రజలు తిరస్కరిస్తారని చేసిన వ్యాఖ్యలు సంచలనం అయిన విషయం తెలిసిందే. సొంత పార్టీ నేతలను ఉద్దేశించే ఆయన ఆ వ్యాఖ్యలు చేశారని అప్పట్లో వార్తలు గుప్పుమన్నాయి.

## చంద్రబాబు కట్టే రాజధాని బాహుబలి సెట్టింగులే..!

చెప్పారు. ప్రతి పేదవాడికి ఇళ్లు ఇస్తానని బాబు హామీ ఇచ్చారు. జాబు రావాలంటే.. బాబు రావాలని సినిమా డైలాగ్ చెప్పారు. చంద్రబాబు ప్రతీ కులాన్నీ మోసం చేశారు. మూడేళ్లలోనే పోలవరం పూర్తి చేస్తానని తప్పుడు హామీ ఇచ్చారు. చంద్రబాబు చెప్పే డైలాగ్ వింటే గుండె ఆగి చావాల్సిందే. నాలుగేళ్లు పవన్, బీజేపీతో చంద్రబాబు కాపురం చేశాడు. చంద్రబాబు కట్టే రాజధాని బాహుబలి సెట్టింగులే అని విమర్శించారు.

## శ్రీవారి ఆలయంలో రథసప్తమికి సర్వం సిద్ధం

ఘట్టం భక్తులకు కనువిందు చేస్తుంది. సూర్యుడు తేజోనిధి, సకల రోగ నివారకుడు. ప్రక ృతికి చైతన్యప్రదాత. వర్షాలు, వాటి వల్ల పెరిగే చెట్లు, చంద్రుడు, అతని వల్ల పెరిగే సముద్రాలు మొదలైనవన్నీ సూర్యతేజం వల్లనే వెలుగొందుతున్నాయి. సూర్యప్రభ వాహనంపైన శ్రీనివాసుని దర్శనం వల్ల ఆరోగ్యం, విద్య, ఐశ్వర్యం, సంతానం వంటి ఫలాలు భక్తకోటికి సిద్ధిస్తాయి.

### చిన్నశేషవాహనం

పురాణ ప్రాశస్త్యం ప్రకారం చిన్నశేషుడిని వాసుకిగా భావిస్తారు. శ్రీవైష్ణవ సంప్రదాయానుసారం భగవంతుడు శేషి, ప్రపంచం శేషభూతం. శేషవాహనం ఈ శేషిభావాన్ని సూచిస్తుంది. చిన్నశేష వాహనాన్ని దర్శిస్తే భక్తులకు కుండలినీయోగ సిద్ధిఫలం లభిస్తుందని ప్రశస్తి.

### గరుడ వాహనం

శ్రీవారికి అత్యంత ప్రీతిపాత్రమైనది గరుడ వాహనం. పౌరాణిక నేపథ్యంలో 108 వైష్ణవ దివ్యదేశాలలోనూ గరుడసేవ అత్యంత ప్రాముఖ్యతను సంతరించుకుంది. దాస్య భక్తితో కొలిచే భక్తులకు తాను దాసుడినవుతానని గరుడవాహనం ద్వారా స్వామివారు తెలియజేస్తాడు. మానవులు జ్ఞానవైరాగ్య రూపాలైన రెక్కలతో విహరించే గరుడుని దర్శిస్తే సర్వపాపాలు తొలగుతాయని స్వామివారు భక్తకోటికి తెలియజెప్పుతున్నాడు.

### హనుమంత వాహనం

శేషాచలాధీశుడు రాముని అవతారంలో తన భక్తుడైన హనుమంతునిపై ఊరేగి భక్తులకు దర్శనమిస్తాడు. హనుమంతుడు భగవత్ భక్తులలో అగ్రగణ్యుడు. గురుశిష్యులైన శ్రీరామ హనుమంతులు తత్త్వవివేచన తెలిసిన మహనీయులు కావున ఈ ఇరువురినీ చూసిన వారికి వేదాలతత్త్వం ఒనగూరుతుంది.

### చక్రస్నానం

శ్రీవరాహస్వామివారి ఆలయం వద్ద గల స్వామిపుష్కరిణిలో చక్రస్నానం నిర్వహిస్తారు. ఈ సందర్భంగా చక్రత్తాళ్వార్లకు పాలు, పెరుగు, నెయ్యి, తెనె, చందనంతో అర్చకులు అభిషేకం చేస్తారు. ఈ అభిషేక కైంకర్యాన్ని అందుకుని చక్రత్తాళ్వార్ ప్రసన్నుడవుతాడు. చక్రస్నానం సమయంలో అధికారులు, భక్తులందరూ పుష్కరిణిలో స్నానం చేసి యజ్ఞఫలాన్ని పొందుతారు.

### కల్పవ ృక్ష వాహనం

శ్రీమలయప్పస్వామివారు ఉభయదేవేరులతో కలిసి కల్పవ ృక్ష వాహనంపై ఆలయ నాలుగు మాడ వీధుల్లో విహరించి భక్తులకు దర్శనమిస్తారు. క్షీరసాగరమథనంలో ఉద్భవించిన విలువైన వస్తువుల్లో కల్పవ ృక్షం ఒకటి. కల్పవ ృక్షం నీడన చేరిన వారికి ఆకలిదప్పులుండవు. పూర్వజన్మస్మరణ కూడా కలుగుతుంది. ఇతర వ ృక్షాలు తాము కాచిన ఫలాలు మాత్రమే ప్రసాదిస్తాయి. అలాకాక కల్పవ ృక్షం కోరుకున్న ఫలాలన్నింటినీ ప్రసాదిస్తుంది. కల్పవ ృక్ష వాహన దర్శనం వల్ల కోరిన వరాలను శ్రీవారు అనుగ్రహిస్తారని భక్తుల విశ్వాసం.

### సర్వభూపాల వాహనం

సర్వభూపాల అంటే విశ్వానికే రాజు అని అర్థం. అంటే శ్రీవారు సకల దిక్పాలకులకు రాజాధిరాజని భావం. తూర్పుదిక్కుకు ఇంద్రుడు, ఆగ్నేయానికి అగ్ని, దక్షిణానికి యముడు, నైరుతికి నిర ృతి, పశ్చిమానికి వరుణుడు, వాయువ్యానికి వాయువు, ఉత్తరానికి కుబేరుడు, ఈశాన్యానికి పరమేశ్వరుడు అష్టదిక్పాలకులుగా విరాజిల్లుతున్నారు. వీరందరూ స్వామివారిని తమ భుజస్కంధాలపై, హ ృదయంలో ఉంచుకుని సేవిస్తారు. తద్వారా వారి పాలనలో ప్రజలు ధన్యులవుతారు అనే సందేశాన్ని స్వామివారు అందిస్తున్నారు.

### చంద్రప్రభ వాహనం

చంద్రుడు శివునికి శిరోభూషణమైతే ఇక్కడ శ్రీహరికి వాహనంగా ఉండడం విశేషం. చంద్రోదయం కాగానే కలువలు వికసిస్తాయి. సాగరుడు ఉప్పొంగుతాడు. చంద్రప్రభ వాహనంపై స్వామిని చూడగానే భక్తుల మనసు ఉప్పొంగుతుంది. భక్తుల కళ్లు వికసిస్తాయి. భక్తుల హ ృదయాల నుండి అనందరసం స్రవిస్తుంది. ఆధ్యాత్మిక, ఆదిభౌతిక, ఆది దైవికమనే మూడు తాపాలను ఇది నివారిస్తుంది.

# ఎడల్‌వైజ్‌ను నిషేధించండి: ఆర్ పవర్

ముంబయి: అడాగ్ షేర్ల పతనానికి కారణమైందని ఆరోపణలు ఎదుర్కొంటున్న ఎడల్‌వైజ్ ఫైనాన్షియల్ సర్వీస్ గ్రూప్‌ను సెక్యూరిటీ మార్కెట్ నుంచి నిషేధించాలని అనిల్ అంబానీ నేత ృత్వంలోని రిలయన్స్ పవర్ సెబీని కోరింది. ఈ మేరకు ఫిబ్రవరి 6న సెబీకి ఘాటైన పదాలతో లేఖ రాసింది. ఆ సంస్థను సెక్యూరిటీ మార్కెట్ నుంచి దూరంగా ఉండేలా ఆదేశాలు జారీ చేయాలని కోరింది. మార్కెట్‌ను దుర్వినియోగపర్చి షేరు ధరల పతనానికి కారణమైందని పేర్కొంది. అడాగ్ గ్రూప్ షేర్ల పతనంపై సెబీ దర్యాప్తు చేపట్టాలని కోరింది. ఈ క్రమంలో భారీగా షేర్ల విక్రయానికి పాల్పడిన బ్రోకరేజీ సంస్థల్లోని వ్యక్తుల రికార్డులు, ఫోన్ కాల్స్, ఎస్ఎంఎస్‌లను తనిఖీ చేయాలని పేర్కొంది.

ఎడల్‌వైజ్ మార్కెట్ ధర కంటే తక్కువకు షేర్ల విక్రయ ఆర్డర్లను పెట్టిందని, దీంతో అడాగ్ షేర్లు భారీగా పతనమయ్యాయని ఈ లేఖలో ఆర్‌పవర్ విశ్లేషించింది.

ఇలాంటి చర్యల కారణంగా నగదు మార్కెట్లతోపాటు డెరివేటివ్ మార్కెట్లలో కూడా షేరు బాగా కుంగిందని పేర్కొంది. ఉద్దేశపూర్వకంగానే ఆర్‌పవర్ షేర్లను దెబ్బతీశారని ఆరోపించింది. దీనిపై అడాగ్ గ్రూప్ ప్రతినిధి మాట్లాడుతూ తమ కంపెనీల వాటాదారుల హక్కులు కాపాడేందుకు చట్టపరంగా అవసరమైన చర్యలు తీసుకొంటామని తెలిపారు.

## ధర్మపోరాట దీక్షకు మద్దతు



అనంతగిరిః మండలకేంద్రం అనంతగిరి అంబేద్కర్ విగ్రహం వద్ద తెలుగుదేశం పార్టీ ఆద్వర్యంలో చంద్రంబాబు నాయు డిల్లీలో చేస్తున్న దర్మపోరాట దీక్షకు సంఘీభావంగా సోమవారం అనంతగిరి లో ధీక్షజరిగింది ముందుగా బొడ్డచెట్టుకోలనీ నుంచి ర్యాలీగా అంబేద్కర్ విగ్రహం వరకు వచ్చి అంబేద్కర్ విగ్రహం నకు పూలమాల వేసి ధీక్షలో పాల్గొన్నారు ముఖ్య అతిథిగా వచ్చిన రాష్ట్ర యస్సీ యస్టీ కమీషన్ సభ్యులు సీవేరి అభ్రహం మాట్లాడుతూ బిజేపి ప్రభుత్వం నరేంద్రమోడీ అన్నివిధాలుగా ఆంధ్రప్రదేశ్ ను మోసం చేసారని దుయ్యబట్టారు. ఈ కార్యక్రమంలో అనంతగిరి ఎమ్ పీ పి గుజ్జెలపైడితల్లి. జిల్లా పరిషత్ ఉపాధ్యక్షుడు కొట్యాడ అప్పారావు మండలతెలుగుదేశం, పార్టీ మాజిఅద్యక్షులు జన్ని అప్పారావు శిరగం రామునాయుడు మొసియా జోగులు భీంపోలు. శివ పుష్పానందం, రామయ్య, సారదొన్నుర్కోకురు మాజీ సర్పంచ్ దొన్ను, సురేష్, ముత్యాలమ్మ దయానిధి, చిరంజీవి, తమ్మయ్య పెద్దసంఖ్యలో ప్రజలు తెలుగుదేశం పార్టీ కార్యకర్తలు పాల్గొన్నారు.

## విద్యుత్ మీటర్ల రీడర్ల రిలే నిరాహార దీక్ష ప్రారంభం

విశాఖపట్నంః పీస్ రేట్ రద్దుచేసి నెలవారీ జీతాలు చెల్లించాలని, ఉద్యోగ భద్రత కల్పించాలని ,విద్యుత్ యాజమాన్యం నేరుగా జీతాలు చెల్లించాలని, పెయిడ్ హాలిడేస్ ఇవ్వాలని, సుప్రీం కోర్టు తీర్పు ప్రకారం సమాన పనికి సమాన వేతనం ఇవ్వాలని తదితర డిమాండ్లపై ఆంధ్ర ప్రదేశ్ విద్యుత్ మీటర్ రీడర్ల రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు 11. 2. 2019 జీవీఎంసీ గాంధీబొమ్మ వద్ద రిలే నిరాహార దీక్షలు ప్రారంభమయ్యాయి. రెండు రోజులు జరిగే ఈ దీక్షలో మొదటిరోజు అనగా 11 .2 .2019నకె.శివారెడ్డి, ఎన్ .శ్రీనివాసరావు, డి. అప్పలరెడ్డి, డి. జగదీష్ ,డి.బి. రాజు , చిన్న, ఎల్ . రామకృష్ణ పాల్గొన్నారు. వీరికి మద్దతుగా పెద్ద సంఖ్యలో మీటర్ రీడర్లు దీక్షా శిబిరానికి హాజరై పాల్గొన్నారు. దీక్షా శిబిరాన్ని ఏపీ ఈపీడీసీఎల్ మీటర్ రీడర్స్ యూనియన్ గౌరవాధ్యక్షులు జి ఎస్ రాజేశ్వర రావు ప్రారంభించారు ఆయన తన ప్రసంగంలో పిస్ రేట్ పై పనిచేస్తున్న మీటర్ రీడర్లు నెలంతా డిపార్ట్మెంట్ లోని సెక్షన్ ఆఫీస్లను అంటిపెట్టుకుని పనులు చేస్తున్నందున వారికి పీస్ రేట్ రద్దుచేసి నెలవారి జీతాలు చెల్లించాలని ప్రభుత్వాన్ని అనేక సంవత్సరాలుగా డిమాండ్ చేస్తున్నా ప్రభుత్వం యాజమాన్యాలు పట్టించుకోనందున ఆందోళన కార్యక్రమాలు చేపట్టాల్సి వచ్చిందని అలాగే యాజమాన్యమే నేరుగా జీతాలు చెల్లించే ఏర్పాటు చేయాలన్న డిమాండ్ కూడా ఎంతో సమంజసమైనది కావున అందు కోసం పోరాడుతున్న మీటర్ రీడర్లను అభినందించారు. 11,12 తేదీల్లో జరిగే రిలే నిరాహార దీక్షలను 13వ తేదీన జరిగే ఛలోసిఎండి ఆఫీస్ కార్యక్రమాన్ని విజయవంతం చేయడం ద్వారా తమ కోరికల సాధన కోసం కృషి చేయాలని పిలుపు నిచ్చారు.

ప్రభుత్వం కాని దిగి రానట్లయితే పోరాటాన్ని ఉధృతం చేయాలని పిలుపు నిచ్చారు. నిరాహార దీక్ష శిబిరాన్ని ఉద్దేశించి సిఐటియు నగర అధ్యక్షులు ఆర్ కె ఎస్వీ కుమార్, బ్యాంక్ బెఫీ నాయకులు ఏ కృష్ణమోహన్ మీటర్ రీడర్ల పోరాటానికి సంఘీభావం తెలియ జేస్తూ ప్రసంగించారు. దీక్షా శిబిరానికి వి. శ్రీనివాసరావు, ఆర్.ఈశ్వరరావు ,పి.సిహెచ్.శేఖర్, జి. రాంబాబు, ఎస్. రాము, ఎన్.కె.మల్లేష్ నాయకత్వం వహించారు.

## బాబుకి మద్దతుగా దీక్షలు



మధురవాడః జీవీఎంసీ 4వ వార్డు తెలుగుదేశం పార్టీ కార్యాలయం ఎదుట సోమవారం టీడీపీ వార్డు అధ్యక్షుడు మన్యాల సోంబాబు అద్వ్యర్యం లో ఢిల్లీ లో ముఖ్యమంత్రి చంద్రబాబు చేస్తున్న ధర్మ పోరాట దీక్షకు మద్దతు పలుకుతూ ధర్నా చేపట్టారు.రాష్ట్ర ప్రజలపై కేంద్రం వివక్ష చూపడం సరైనదికాదని అన్నారు ఈ దీక్షలు ద్వారానైనా కేంద్రానికి కనువిప్పు కలగాలని కోరారు, విభజన హామీలు, ప్రత్యేక హోదా విష్యం పై కేంద్రం స్పష్టత ఇవ్వాలని లేని పక్షంలో తెలుగుప్రజల తరుపున ధర్మ పోరాట దీక్షలు ఉద్రిక్తం చేస్తామని హెచ్చరించారు, ఈ కార్యక్రమంలో అర్బన్ జిల్లా ఆర్గనిసింగ్ సేకరిట్రీ బోయి శ్రీను, అర్బన్ జిల్లా కార్యదర్శి దాసరి శ్రీను, పోతిన ప్రసాద్, సోడిపల్లి నారాయణ రావు, 4 వార్డు తెలుగు యువత అధ్యక్షులు లోడగల జానికిరామ్, వార్డు మహిళ అధ్యక్షురాలు బోయి రమాదేవి, దాసరి అనురాధ మరియు కార్యకర్తలు పాల్గొన్నారు.

## మీకోసం అర్జీల పరిష్కారం వేగవంతం



నర్సీపట్నంః మీకోసం కార్యక్రమంలో దాఖలైన అర్జీలను వేగంగా పరిష్కరించాలని రెవిన్యూ డివిజనల్ అధికారి వి.విశ్వేశ్వరరావు అధికారులను ఆదేశించారు. సోమవారం సబ్ కలెక్టర్ కార్యాలయం లో నిర్వహించిన కార్యక్రమంలో ఆయన ప్రజల నుండి వినతులు, ఫిర్యాదులు స్వీకరించారు. 1987 భవన నిర్మాణ కార్మిక సంక్షేమ చట్టం ద్వారా కార్మికులకు పెన్షన్లు, ప్రమాద బీమా, పనిముట్లకు రుణాలు, వారి పిల్లలకు ఉపకార వేతనాలు అందజేయాలని కోరుతూ భవన నిర్మాణ కార్మిక సంఘం డివిజనల్ కార్యదర్శి అడిగర్ల రాజు, కిల్లాడ రామమూర్తి తదితరులు ఆర్డీవోకు దరఖాస్తు సమర్పించారు. నర్సీపట్నం మునిసిపాలిటి 27వ వార్డు కు చెందిన మాకిరెడ్డి గంగరాజు తనకు వృద్ధాప్య పింఛన్ ఇప్పించాలని కోరుతూ దరఖాస్తు చేసుకున్నారు. రోలుగుంట మండలం తమరానపాలెం గ్రామానికి చెందిన తమరాన రామునాయుడు తనకు ఐదు ఎకరాల భూమి ఉందని తన పింఛను నిలిపివేశారన్నారు.

తనకు గల భూమి యొక్క వివరాలను ఎంపీడీవో కు సమర్పించానని, తనకు న్యాయం చేసి వృద్ధాప్య పింఛన్ పునరుద్ధరించాలని దరఖాస్తు చేసుకున్నారు.

నాతవరం మండలం మర్రిపాలెం గ్రామానికి చెందిన ఎలిసెట్టి చంద్రమ్మ తనకు గొలుగొండ మండలం వనపర్తిలో గల భూమిని జంపా భీమరాజు ఆక్రమించుకున్నారని చారణ జరిపి తనకు న్యాయం చేయాల్సిందిగా కోరుతూ దరఖాస్తు సమర్పించారు.

### అయ్యన్న కాలనిలోని ఖాళీ స్థలాల కబ్జాదారులుపై

## వెంటనే చర్యలు చేపట్టాలి

**సమాచార హక్కు చట్టం రాష్ట్ర కమిటీ సభ్యులు దొండా చిన్న అప్పారావు**



నర్సీపట్నంః అయ్యన్న కాలనిలోని ఖాళీ స్థలాల కబ్జాదారులు పై వెంటనే చర్యలు చేపట్టాలని సమాచార హక్కు చట్టం రాష్ట్ర కమిటీ సభ్యులు దొండా చిన్న అప్పారావు డిమాండ్ చేశారు. నర్సీపట్నంలో సోమవారం ఎస్సీ, ఎస్టీ, బిసి, మైనారిటీ ఐక్య వేదిక సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో రాష్ట్ర సమాచార హక్కు చట్టం కమిటీ మెంబర్ దొండ చిన్న అప్పారావు మాట్లాడుతూ నర్సీపట్నం మున్సిపాలిటీ 27వ వార్డు అయ్యన్నకాలనీ నందు 1999వ సంవత్సరంలో ప్రభుత్వం వారు బడుగు బలహీన వర్గాల వారికి రెండు సెంట్లు స్థలమును కేటాయించి మండల రెవెన్యూ అధికారి లబ్ధిదారులకు పంపిణీ చేశారన్నారు. అయ్యన్న కాలనీ చెందిన తాపీమేస్త్రి ఆ ఇంటి స్థలాల పై అవగాహన కలిగి ఉండి లబ్ధిదారుల స్థలాలను కబ్జా చేసి సొంత ప్రయోజనాల కొరకు లబ్ది పొందుతున్నారన్నారు. ప్లాట్ నెంబర్ 45/6 బ్లాక్, 226/22 బ్లాక్, 59,52,60/5 బ్లాక్ ఆప్పోసైట్ ప్రొవిషన్ పట్టాలు, 182/9 బ్లాక్, 139/9 బ్లాక్, 13,122,116/2 బ్లాక్, 45/6 బ్లాక్ 500లోని రిఅలట్మెంట్ ప్రొవిషన్ సైట్లు, వేకెన్సీ స్థలాలు(విఎస్), రేకుల షేడ్లు తనకు నచ్చిన వారికి అమ్ముకుంటున్నాడుదన్నారు. బ్లాక్ నంబర్1లో 138 నుండి 143 వరకు ఆనుకొని ఉన్న వేకెన్సీ స్థలాలను కబ్జా చేసి వాటిలో వ్యాపార సముదాయాలు నిర్మించి వ్యాపారం చేస్తున్నారన్నారు. కబ్జా స్థలాల విషయంలో నర్సీపట్నం టౌన్ పోలీసు వారు ఆ తాపీమేస్త్రీతో పాటు మరికొంతమంది పై 41 సిఅర్పిసి ద్వారా కేసు నమోదు చేసి ఎమ్ ఈ ఎమ్ కోర్టులో 109 సిఅర్పిసి కింద బైండోవర్ చేశారన్నారు. అయినను వారు ప్రవర్తనలో మార్పు లేదని సదరు రెవిన్యూ శాఖా మండల తహసీల్దార్, రెవిన్యూ డివిజనల్ అధికారి వారు ఇంకా పూర్తిగా దర్యాప్తు జరిపి నిజమైన లబ్దిదారులకు స్థలాలు కేటాయించాలని డిమాండ్ చేశారు.

లేనియెడల దశల వారీగా ఆందోళన చేపట్టి జిల్లా, రాష్ట్ర స్థాయిలో అధికారుల దృష్టికి తీసుకు వెళతామని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా సమాచార హక్కు చట్టం సభ్యులు జక్కు నరసింహమూర్తి, జిల్లా రెల్లి సంఘం అధ్యక్షుడు యర్రంశెట్టి పాపారావు, గిరిజన సంఘం నాయకులు పి. గిరిశాస్త్రి, ఎమ్మార్పీఎస్ నాయకులు, సిహెచ్. నూకేశ్వరరావు, ఎం సతీష్, దళిత హక్కుల పోరాట సమితి అప్పలారాజు తదితరులు పాల్గొన్నారు.

### దశాబ్ధ కాలం నాటి డ్రైనేజీ సమస్యకు పరిష్కారం చూపిన విజయ్



నర్సీపట్నంః నర్సీపట్నం మున్సిపాలిటీలోని 22 వార్డులో పెద్దచెరువు నుండి బంతువీధి, వెంకు నాయుడుపేట మీదుగా పురాతనమైన కాలువ ఇరిగేషన్ కాలువ సమస్య అయ్యన్న యువసేన అధ్యక్షులు చింతకాయల విజయ్ పరిష్కార మార్గం చూపారు. ఇటీవల ఇంటింటికి తెలుగుదేశం కార్యక్రమంలో ఇక్కడి ప్రజలు ఈ సమస్యను విజయ్‌కు తెలిపారు. దీంతో స్పందించిన విజయ్ మంత్రి అయ్యన్న దృష్టికి తీసుకువెళ్లి కాలువ పనులకు రూ.40లక్షలు మంజూరు చేయించారు. కాగా సోమవారం మంత్రి సతీమణి చింతకాయల పద్మావతి, విజయ్‌లు ఈ పనులకు శంకుస్థాపన చేశారు.

అనంతరం విజయ్ మాట్లాడుతూ ఇంటింటికి తెలుగుదేశం కార్యక్రమం వచ్చినప్పుడు ఈ వార్డు ప్రజలు ఈ సమస్యను తీర్చాలని కోరారని, దీంతో మంత్రి అయ్యన్న దృష్టికి తీసుకువెళ్లి నిధులు మంజూరు చేయించామన్నారు. ఇంటింటికి తెలుగుదేశం కార్యక్రమంలో వచ్చిన సమస్యలను పరిష్కరిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కౌన్సిలర్లు, నాయకులు, ప్రజలు పాల్గొన్నారు.

## నేడు కొండపాలెంలో గౌరపరమేశ్వరుల ఉత్సవం

రోలుగుంటః మండలంలోని కొండలపాలెంలో మంగళవారం గౌరీపరమేశ్వరుల ఉత్సవం జరగనున్నట్లు మాజీ సర్పంచ్ బంటు సూర్యసన్యాసిదేముళ్లు తెలిపారు. ఏటా ఫిబ్రవరి రెండో వారంలో గౌరీపరమేశ్వరుల ఉత్సవం చేయడం ఆనవాయితీగా వస్తుందన్నారు. ఈ ఏడాది కూడా వేడుకలకు ఏర్పాట్లు చేస్తున్నామన్నారు. 12వ తేదీ రాత్రి నేల డ్యాన్సులు, కోలాటాలు, తీన్‌మార్, ఇతర సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు.

**నేడు రోలుగుంటలో ఎల్‌ఎల్‌ఆర్ మేళా**

రోలుగుంట తహశీల్దార్ కార్యాలయం వెనుక ఆవరణలో మంగళవారం ఎల్‌ఎల్‌ఆర్ మేళా నిర్వహించనున్నట్టు మీ సేవ కేంద్రం నిర్వాహకుడు ప్రసాద్ తెలిపారు. అభ్యర్థులు ముందుగా మీ సేవా కేంద్రంలో ఫొటో, ఆధార్ కార్డు, జనన ధృవీకరణ పత్రంతో ఒక వాహన లైసెన్సుకు రూ.330, రెండు వాహనాల లైసెన్సుకు రూ.460 చెల్లించా స్లాట్ బుక్ చేసుకోవాలన్నారు. పూర్తి వివరాలకు 9640119119 సెల్ నెంబరును సంప్రదించాలని సూచించారు.

## మోడల్ స్కూల్లో ప్రవేశానికి గడువు పెంపు

రావికమతంః మండలంలోని మరుపాక మోడల్ స్కూల్‌లో ఆరో తరగతిలో ప్రవేశానికి సంబంధించి దరఖాస్తు గడువును ఈ నెల 20వ తేదీ వరకు పొడిగించినట్లు ప్రిన్సిపాల్ కృష్ణవేణి తెలిపారు. ఈ సందర్భంగా ఆమె స్థానిక విలేకరులతో మాట్లాడారు. ప్రవేశ పరీక్ష దరఖాస్తుకు ఈ నెల 9చివరి తేదీ ముందు ప్రకటించారని, కానీ ప్రభుత్వం ఈ గడువును ఈ నెల 20వరకూ పొడిగిస్తూ ఉత్తర్వులు జారీ చేసిందన్నారు. ఈ అవకాశాన్ని విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు.

## ధర్మపోరాట దీక్షకు మద్దతుగా బైక్ ర్యాలీ



కొయ్యూరుః ఢిల్లిలో జరుగుతున్న ధర్మపోరాట దీక్షకు మద్దతుగా కొయ్యూరు మండలంలోని టీడీపీ నాయకులు ప్రధాని మోదీ దిష్టిబమ్మను శవయాత్ర నిర్వహించారు. అనంతరం బైక్ ర్యాలీ చేశారు. రాష్ట్రానికి ప్రత్యేక హోదా ఇస్తామని హామీ ఇచ్చి చివరికి మోసం చేశారని, అలాగే విభజన చట్టంలో పొందుపర్చిన హామీలు గాలికి వదిలి కావాలనే తెలుగు ప్రజలను అన్యాయం చేయడమే కాక, కక్ష పూరింపు చర్యలకు మోదీ పాల్పడుతున్నారని టీడీపీ నాయకులు ఆగ్రహం వ్యక్తం చేశారు.

ఇచ్చిన హామీలు నెరవేర్చే మేరకు పోరాటం ఆగదని నాయకులు హెచ్చరించారు. ఈ సందర్భంగా రాష్ట్ర ఎస్టీసెల్ అధ్యక్షులు ఎంవివి.ప్రసాద్ మాట్లాడుతూ మోదీ శవయాత్ర నిర్వహించి కొయ్యూరు నుండి చింతపల్లి వరకు ఈ శవయాత్ర నిర్వహించడం జరుగుతుందని అన్నారు.

ఈ కార్యక్రమంలో మాజీ మంత్రి మణికుమారి, బర్ర నాగరాజు, కొయ్యూరు ఎంపిపి జి.సత్యనారాయణ, జెడ్పీటీసీ గాడి శ్రీరామ్మూర్తి, అనిశెట్టి చిరంజీవి, భాస్కరరావు(బాచి), నాగేశ్వరరావు, ఎంపిటిసి శివరామరాజు, పలువురు బ్యాక్ ర్యాలీలో పాల్గొన్నారు.

## పోలవరం ప్రాజెక్ట్ సందర్శనకు వెళ్లిన అమ్మపేట రైతులు



గొలుగొండః మండలంలో అమ్మపేట నుండి పలువురు రైతులు పోలవరం ప్రాజెక్టు సందర్శించడానికి బయలుదేరి వెళ్లారు.

ఇరిగేషన్ అధికారుల ఆధ్వర్యంలో వెళ్లిన రైతులంతా ప్రాజెక్టు నిర్మాణ పనితీరును పరిశీలించారు. నిర్మాణ పనితీరును ఇరిగేషన్ అధికారులు రైతులకు వివరించారు.

నిర్మాణం పూర్తయితే రైతులకు ఎంతో మేలు జరుగుతుందని గొర్లి సత్యనారాయణ, గొర్లి రమణ తదితర రైతులు తెలిపారు. సందర్శన అనంతరం రైతులంతా అమ్మపేట చేరుకున్నారు.

## అంతర్గత రహదారుల పరిశుభ్రతకు దోహదపడండి

### జివిఎంసి కమిషనర్ హరినారాయణన్

విశాఖపట్నం: నగరంలోని అంతర్గత రహదారుల పరిశుభ్రతకు దోహదపడాలని జివియంసి కమిషనర్ హరినారాయణన్ పేర్కొన్నారు. క్షేత్ర పర్యటనలో భాగంగా సోమ వారం ముడవ జోన్ 20వ వార్డులో పర్యటించి పలుసూచనలు చేశారు. డ్రెయిన్లలో చెత్త లేకుండా చూడాలని ఆదేశించారు. రహదారులు, బిన్లను పరిశుభ్రం చేయాలని కోరారు. డోర్-టు-డోర్ చెత్త సేకరణ సమర్ధవంతంగా నిర్వహించాలని పేర్కొన్నారు. మెయిన్ రోడ్లతో బాటు వీధులను పరిశుభ్రం చేయాలని ఆదేశించారు. నగరంలో అపారిశుధ్యం లేకుండా చూడాలని పేర్కొన్నారు. అపారిశుధ్యమే అనారోగ్యాలకు హేతువని, అపారిశుధ్యంనకు పుల్ స్టాప్ పెట్టాలని సూచించారు. ఆదివారం శానిటేషన్ నిర్వహించడానికి 1500 మంది కార్మికులకు కేటాయించినట్లు తెలియజేశారు. త్వరలో నగరంలో ప్రీ ప్యాబ్రికేటెడ్ యూరినల్స్‌ను ఏర్పాటు చేయనున్నట్లు తెలిపారు. ఓపెన్ డెఫికేషన్, ఓపెన్ యూరినేషన్ లేకుండా చర్యలు తీసుకోవాలని పేర్కొన్నారు. రామోజిపేట మరుగు దొడ్డిని సందర్శించి సరైనవిధంగా నిర్వహించడం లేదని అతనిస్దానంలో మంచి నిర్వాహకుని కేటాయించాలని ఆదేశించారు చార్ట్ ప్రకారం విధులను నిర్వర్తించడం, పర్యవేక్షించడం ద్వారా నగరాన్ని స్వచ్ఛనగరంగా తీర్చిదిద్దాలని జోనల్ కమిషనర్ చిట్టి బాబును ఆదేశించారు. పర్యటనలో ఇఇ గణేష్, శ్రీనివాసరావు, ఏసిపి సత్యనారాయణ, ఏ.యం.ఒ.హెచ్ డా.సుధాకర్, శానిటరీ ఇన్‌స్పెక్టర్, శానిటరీ సూపర్‌వైజర్ తదితరులు పాల్గొన్నారు.

**చికెన్ సెంటర్‌కు పదివేల జరిమాన**

దండుబజార్ శ్రీకుమార్ ఎంటర్‌ప్రైజెస్ చికెన్‌సెంటర్‌కు పదివేల జరిమాన విధించారు. అదేవిదంగా శానిటరీ మేస్త్రీకి 500 రూపాయల జరిమాన విధించారు.

## యర్రవరం, తెరుపుపల్లిలో పారిశుద్యం అధ్వాన్నం

యలమంచిలి రూరల్ః మున్సిపాలిటీలోని విలీన గ్రామాలైన యర్రవరం, తెరుపుపల్లిల్లో పారిశుద్యం నిర్వహణ అధ్వాన్నంగా ఉంది. మున్సిపాలిటీలో విలీనం చేసి నాలుగున్నర ఏళ్లు అయినా వసతులు కల్పించలేదు. తెరువుపల్లిలో మురుగునీరు ఎక్కడి నిలిచిపోయి రోడ్లు మీదకు వచ్చేస్తుంది. దీని కారణంగా రోడ్లు చిధ్రమై రాకపోకలకు ప్రజలు నానా ఇబ్బందులు పడుతున్నారు. వాహనచోదకులు ఇబ్బందులు అయితే వర్ణణాతీతం అని చెప్పాలి. మురుగు కాలువలు సరిగ్గా లేక రోజుల తరబడి నీరు నిలిచిపోతుంది. దీంతో దోమల బెడద పెరిగిపోయి గ్రామస్థులు నిద్రలేని రాత్రులు గడపాల్సి వస్తోంది. ఆస్తి పన్ను భారీగా పెంచిన అధికారులు వసతులు కల్పనలో మాత్రం నిర్లక్ష్యం ప్రదర్శిస్తున్నారని గ్రామస్థులు మండిపడుతున్నారు.

## 62 వ రోజుకు చేరిన దీక్షలు

అనకాపల్లి : అనకాపల్లి మండలం టి. వెంకుపాలెం గ్రామ పరిధిలోని సర్వే నెంబరు 67,68 లో గల భూమిలో సాగు రైతులకు పరిహారం చెల్లించాకే భూములు సేకరించాలనే డిమాండ్‌తో జనసేన పార్టీ నియోజకవర్గ నాయకులు కొణతాల సీతారాం చేపట్టిన రిలే దీక్షలు సోమవారం నాటికి 62వ రోజుకు చేరుకున్నాయి. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ జనసేన నేత సీతారాం ఆధ్వర్యంలో తాము చేపట్టిన దీక్షలకు ఇప్పటికైనా స్పందించడం సంతోషంగా ఉందన్నారు. తమ కోసం సీతారాం పడుతున్న శ్రమ ఎప్పటికీ మరువలేనిదన్నారు. వెంటనే అర్హులైన వారందరికీ పరిహారం ఇచ్చి ప్రభుత్వం చిత్తశుద్ధి నిరూపించుకోవాలని ఈ సందర్భంగా రైతులు డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో జనసేన నాయకులు షేక్ ఉమర్, దాడి బుజ్జి, కాండ్రేగుల సునీల్, సింహాద్రి తదితరులు పాల్గొన్నారు.

## నాతవరం తహశీల్దార్‌గా లక్ష్మణప్రసాద్

నాతవరంః నాతవరం తహశీల్దార్‌గా లక్ష్మణప్రసాద్ నియమితులయ్యారు. ఎన్నికల సమీపిస్తున కారణంగా బదిలీల్లో భాగంగా విజయనగరం జిల్లాలో పని చేసిన లక్ష్మణప్రసాద్‌ను నాతవరం తహశీల్దార్‌గా నియమించారు. ఇక్కడి తహశీల్దార్‌గా కనకరావు ఉన్నారు. ఆయన స్థానంలో లక్ష్మణ ప్రసాద్‌ను నియమించారు. త్వరలో ఈయన విధుల్లో చేరాల్సి ఉంది.

## ఆర్డీవో విశ్వేశ్వరరావు బదిలీ

నర్సీపట్నంః నర్సీపట్నం రెవిన్యూ డివిజనల్ అధికారి గా పనిచేస్తున్న వి.విశ్వేశ్వరరావుకు బదిలీ అయింది. ఆయన విజయనగరం జిల్లా పార్వతీపురం ఐటిడిఏ గిరిజన సంక్షేమ శాఖ ఉప సంచాలకులు (ట్రైబల్ వెల్ఫేర్ డిప్యూటి డైరెక్టర్)గా, కురుపాం అసెంబ్లీ నియోజకవర్గ రిటర్నింగ్ అధికారిగా నియమితులయ్యారు. వీరి స్థానంలో నర్సీపట్నం ఆర్డీవోగా ప్రస్తుతం విశాఖపట్నం ఏపీఐఐసీ ఉప కలెక్టర్‌గా పనిచేస్తున్న ఆర్.గోవిందరావు నియమితులయ్యారు. ఈ విషయమై సోమవారం ఉదయం ఉత్తర్వులు విడుదలయ్యాయి.

### నర్సీపట్నంలో మాన్యశ్రీ పండిత్ దీన్‌దయాల్ వర్ధంతి

నర్సీపట్నం : భారతీయ జనతా పార్టీ నర్సీపట్నం అసెంబ్లీ కన్వీనర్ కాళ్ల సుబ్బారావు ఆధ్వర్యంలో పార్టీ కార్యాలయంలో సోమవారం మాన్యశ్రీ పండిత్ దీన్‌దయాల్ ఉపాధ్యాయ 51వ వర్ధంతి కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా సుబ్బారావు మాట్లాడుతూ పండిత్ దీనదయాల్ ఉపాధ్యాయ తన ఏకాత్మక మానవతావాద సిద్ధాంతాలతో ప్రపంచానికే ధృవతారగా నిలిచారన్నారు. ఆయన అడుగుజాడల్లో సబ్‌కా సాత్, సబ్‌కా వికాస్ అనే నినాదంతో ప్రధాని మోడీ నాయకత్వంలో దేశ ప్రజలందరికి అనేక సంక్షేమ పథకాలను తీసుకురావడం జరిగిందన్నారు. రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు గాదె శ్రీనివాసరావు మాట్లాడుతూ మార్చి 1న విశాఖలో జరిగే ప్రధాని మోడీ సమావేశం విజయవంతం చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో ఒబిసి మోర్చ జిల్లా అధ్యక్షులు బంగారు ఎర్రినాయుడు, చినసత్యం, గొంప సత్యనారాయణ, పట్టణ అధ్యక్షులు పాకలపాటి అరవింద్‌కుమార్, ఈశ్వరరావు పాల్గొన్నారు.

విజయభాను

సంపాదకీయం

## ఒక శకసమాప్తం

నిరంతరం ఉద్యమాలతో, రాజకీయాలతో మమేకమైన అరుదైన స్వతంత్ర ఆలోచనాధార గల నాయకుడు జార్జి ఫెర్నాండెజ్ కన్ను మూయడం ఒక శకసమాప్తిని సూచిస్తున్నది. ప్రత్యేకించి కార్మికోద్యమాలలో, సోషలిస్టు రాజకీయాలలో ఆయన నిర్వహించిన క్రియాశీల పాత్ర విస్మరించలేనిది. తాను నమ్మిన వాదనను, ఎంచుకున్న మార్గాన్ని అత్యంత కఠోరంగా, ఉద్వేగభరితంగా ఆచరించే, అనుసరించే వ్యక్తిత్వం ఆయనది. ఈ పోరాట స్వభావం, చెదరని వ్యక్తిత్వమే ముంబయిలో పేవ్‌మెంట్లపై పడుకున్న ఆయనను కేంద్రమంత్రి స్థాయికి చేర్చింది. కేంద్ర మంత్రిగా ఉంటూనే విదేశాలలోని వేర్పాటు ఉద్యమాలకు ఊతం ఇవ్వడం ఆయనకే చెల్లింది. క్రైస్తవాలయంలో పూజారిగా శిక్షణ పొందుతున్న క్రమంలో అక్కడి పరిస్థితులను ఆమోదించలేక, ముంబయి పారిపోయినప్పుడు ఆయన వయసు పందొమ్మిదేండ్లు! ఆ గడ్డు కాలమే ఆయనను కరుడుగట్టిన ఉద్యమకారుడిగా మార్చింది. 1960 దశకం నుంచి ప్రతి దశాబ్దంలోనూ కాల పరిస్థితులకు అనుగుణంగా రూపుదిద్దుకుంటూపోయారు. మన దేశం ఒక్కో దశలో చవిచూసిన సంక్షోభాలకు, రాజకీయాలకు ఆయన నిరంతర పరిణామం అద్దం పడుతుంది. ఫెర్నాండెజ్ ఆయా కాలాలలో నిర్వహించిన పాత్రపై విమర్శలు ఉండవచ్చు. ఆయన భావజాలంతో అందరూ ఏకీభవించకపోవచ్చు. తొలిదశాబ్దాల ఉద్యమ జీవితానికి, చివరిదశ రాజకీయాలకు పొంతన కుదరకపోవచ్చు. కానీ జార్జి ఫెర్నాండెజ్ జీవితాన్ని దేశ పరిణామాల నుంచి విడదీసి చూడలేము. ముంబయిలో అడుగుపెట్టిన అనతికాలంలో రామ్ మనోహర్ లోహియా సోషలిస్టు రాజకీయాలతో ఫెర్నాండెజ్ ప్రభావితులయ్యారు. అప్పటికే బలమైన కాంగ్రెస్ నాయకులకు, కమ్యూనిస్టు ఉద్యమయోధులకు ముంబయి వేదిక. కానీ ఫెర్నాండెజ్‌లోని ఉద్వేగం, కఠోర శ్రమ వారిని అధిగమించేవిధంగా చేసినయి. టాక్సీ డ్రైవర్ల సంఘాన్ని బలమైందిగా తీర్చిదిద్దడం ఆయన ఉద్యమాలకు మొదటి మెట్టు. 19 50, 60 దశకాలలో అనేక బందులు, సమ్మెలు నిర్వహించారు. అనేకసార్లు శిక్షలు పడ్డాయి. ముంబయి కార్మికవర్గంతో ఎంతగా మమేకమయ్యారంటే, ముంబయిలో కిరీటం లేని మహారాజుగా వెలుగుతున్న కాంగ్రెస్ ఘనాపాటిని 1967 లోక్‌సభ ఎన్నికలలో ఫెర్నాండెజ్ మట్టి కరిపించారు. ఈ విజయంతో ఫెర్నాండెజ్ జాతీ యస్థాయిలో గుర్తింపు పొందారు. ఒకవైపు ఇందిరాగాంధీ బలమైన, జనాకర్షణ గల నాయకత్వం. మరోవైపు భిన్న సైద్ధాంతిక రాజకీయప క్షాల పోరాటం. దేశవ్యాప్తంగా వివిధ వర్గాలలో అనిశ్చితి, అసంతృప్తి ఉద్యమాలుగా పెల్లుబుకుతున్న కాలమది. 1974లో ఫెర్నాండెజ్ నాయకత్వంలోని రైల్వే మెన్స్ ఫెడరేషన్ జరిపిన సమ్మె తదనంతర దేశ రాజకీయాలను ప్రభావితం చేసింది. ఇరువై రోజుల పాటు రైళ్ళు నిలిచిపోయాయి. ఆ తర్వాత జయప్రకాశ్ నారాయణ్ కేంద్ర బిందువుగా రాజకీయపక్షాల ఆందోళన మొదలైంది. 1975 జూన్‌లో ప్రధాని ఇందిరాగాంధీ ఎమర్జెన్సీ విధించారు. ప్రతిపక్ష నాయకులను జైలులో పెట్టారు గానీ ఫెర్నాండెజ్ దొరుకలేదు. సోషలిస్టు రాజకీయాలలో ఉన్నా ఆయనది కమ్యూనిస్టులను పోలిన ఉగ్రవాద పోకడ. ఇందిరాగాంధీ సభా వేదికల దగ్గర పేలుళ్లు జరిపించడానికి కుట్ర పన్నారనేది ఆయనపై ఆరోపణ. ఎమర్జెన్సీ విధించిన ఏడాదికి ఆయన దొరికారు. బరోడా డైనమైట్ కేసులో ఆయన ముద్దాయి. ఆయన జైలులో ఉంటూనే 1977 ఎన్నికలలో జనతాపార్టీ అభ్యర్థిగా పోటీచేశారు. సంకెళ్ళతో ఉన్న ఫెర్నాండెజ్ పోస్టర్లతో ప్రచారం సాగింది. మూడు లక్షల మెజార్టీతో ఆయన విజయం సాధించి లోక్‌సభలో అడుగుపెట్టి పరిశ్రమల మంత్రి అయ్యారు. దీంతో ఆయన ఉద్యమకారుడి స్థానంలో కొత్త రాజకీయ నాయకుడు అవతరించాడు. 1970 దశకానికి ముందు తర్వాత ఫెర్నాండెజ్‌లో మార్పు కనిపిస్తుంది. 1969లో సంయుక్త సోషలిస్టు పార్టీ ప్రధాన కార్యదర్శిగా, ఆ తర్వాత 1973లో సోషలిస్టు పార్టీ చైర్మన్‌గా బాధ్యతలు చేపట్టారు. కానీ ఆయన ఇందిరాగాంధీ వ్యతిరేకిగా, కాంగ్రెస్‌కు బద్ధ విరోధిగా ఉన్నంతగా, ముంబయిలో ప్రైవేటు పరిశ్రమల పురోగతిని అడ్డుకోలేదు. ఒక నిలకడైన రాజకీయ విధానాన్ని కొనసాగించలేకపోయారు. మొరార్జీ దేశాయికి అనుకూలంగా పార్లమెంటులో అనర్గళంగా ప్రసంగించి, ఆ మరుసటి రోజే ఫిరాయించడం విమర్శలకు తావిచ్చింది. జనతాదళ్ ఏర్పాటులోనూ ఆయన ప్రధాన పాత్ర పోషించారు. కాంగ్రెస్ పార్టీ దేశవ్యాప్తంగా అత్యంత బలంగా ఉన్నప్పుడు, ఎమర్జెన్సీని వ్యతిరేకించిన క్రమంలో, సీనియర్ కాంగ్రెస్ నాయకులు, సోషలిస్టు నేతలు పరిమిత అవగాహనతో జనసంఘ్‌తో చేతులు కలిపారు.

# రక్తదాన శిబిరానికి అనూహ్య స్పందన




సబ్బవరం : మండల కేంద్రంలో ఉన్న జోడుగుళ్ల బంగారమ్మతల్లి భక్త బృందం జనరేషన్ యువ సభ్యులు సంయుక్తంగా ఆదివారం సబ్బవరం తహశీల్దార్ కార్యాలయం ఆవరణలో రక్తదాన శిబిరం ఏర్పాటు చేసారు. ఈ శిబిరానికి అనూహ్య స్పందన లభించింది. 150 మంది యువకులు ముందుకు రాగా వీరిలో 130 మంది నుండి 130 యూనిట్లు రక్తాన్ని రోటరీ బ్లడ్ బ్యాంకు సిబ్బంది రక్తాన్ని సేకరించారు. జనరేషన్ యువ వ్యవస్థా పకులు బి.నరేష్ కుమార్, బంగారమ్మతల్లి భక్త కమిటీ సభ్యులు శింగంపల్లి వెంకట్రావు మాట్లాడుతూ తాము రక్తదానాన్ని సేకరించడమే కాకుండా ఏ ప్రాంతవాసులైనా ఏ గ్రూపు రక్తం అవసరమైనా మాకు తెలియ జేస్తే వెంటనే ఇప్పిస్తామన్నారు.సేవ చేయడమే మా ధ్యేయమన్నారు. జనరేషన్ యువ ఆధ్వర్యంలో అనాథ పిల్లలను చేరదీసి విద్య నేర్పిస్తామన్నారు. ఈ కారక్రమంలో ప్రతిభ విద్యాలయ అధినేత ఆదిరెడ్డి రమణ, సానిపిరెడ్డి సత్యనారాయణ, బోకం ఎర్రినాయుడు, బండారు పాత్రుడు, కోన నూకరాజు తదితరులు పాల్గొన్నారు.

# పార్టీ నాయకులతో ఎసిపి సమావేశం



భీమునిపట్నం : ఎన్నికల నేపథ్యంలో అన్ని పార్టీల నాయకులు పోలీసుల అనుమతి తప్పనిసరిగా తీసుకోవాలని మధురవాడ ఎ.సి.పి కె.వి.ఎల్ ప్రసన్నకుమార్ తెలిపారు. స్థానిక భీమిలి పోలీస్ స్టేషన్ ఆవరణలో సోమవారం అన్ని పార్టీ నాయకులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎన్నికల నేపథ్యంలో ఎలాంటి కార్యక్రమాలు నిర్వహించిన పోలీసుల అనుమతి తప్పనిసరిగా తీసుకోవాలని అన్నారు. అంతే కాకుండా గవర్నమెంట్ కు సంబంధించిన టెలిఫోన్, కరెంట్ స్థంభాలకు ఎలాంటి ఫ్లెక్సీలు అంటించవద్దని చెప్పారు. బహిరంగ సభలు నిర్వహించిన తప్పనిసరి పోలీ సులు అనుమతి తీసుకోవాలని, అంతే కాకుండా పార్టీ కార్యకర్తలు నిర్వహించిన ఆ కోరినప్పుడు అందులో సమయం కూడా రాయాలని ర్యాలీలు తీసినప్పుడు మందుగుండు కాల్చ కోడదని అలాగే ఆటోలకు మైక్ కట్టినా కూడా అనుమతి తీసుకోవాలని అలాగే ఆటో నెంబర్ కూడా దరఖాస్తు లో రాయాలని తెలిపారు. ఈ సమావేశంలో సి.ఐ వెంకటనారాయణ, ఎస్.ఐ శ్రీను, ఎంపిపి యరబాల క్రిష్ణవేణి అనీల్ ప్రసాద్, జడ్పీటీసీ సరగడ అప్పారావు, గరికిన కింగ్ సుధ. డి.ఎ.ఎన్.రాజు (టీడీపీ), అక్కరమాని. వెంకటరావు, జీరు.వెంకటరెడ్డి (వైకాపా), అలీవర్ రాయ్,వినోద్ బాబు, మహరాజు (జనసేన), అల్లు బాబూరావు (ఎఐటియుసి), ఆర్.ఎస్.ఎన్ మూర్తి, రవ్వ. నరశింగ రావు, (సిఐటియు) అక్రమాని రాము నాయుడు, ఎన్. సురేష్ రెడ్డి, (కాంగ్రెస్) తదితరులు పాల్గొన్నారు.

బాధ్యత పూర్తిగా అయా పార్టీల నాయకులు వహించాలని, ప్రధాన మంది రాలలో ప్రచారాలు నిర్వహించాదనీ స్పష్టం చేశారు. ఎన్నికలు ద ృష్టిలో పెట్టుకొని ఇలాంటి నిర్ణయాలు తీసుకోవడం జరిగినట్లు చెప్పారు. అలాగే సభ నిర్వహించే సమయం లో కుర్చీలు టెంట్ లు మైకులకు కూడా అనుమతి తీసుసుకోవాలని సభకు కోసం అనుమతి

# ముఖ్యమంత్రికి అనకాపల్లి నేతలు సంఘీభావం

## నెహ్రూచౌక్‌లో నిరసన దీక్ష



అనకాపల్లి : పట్టణంలోని నెహ్రూచౌక్‌లో తెలుగు దేశంపార్టీ కార్యకర్తలు, నాయకులు నిరసన దీక్ష చేపట్టారు. సోమవారం ఢిల్లీలో ముఖ్యమంత్రి ప్రత్యేక హోదా విభజన హామీల అమలులో కేంద్ర ప్రభుత్వం ఆంధ్రప్రదేశ్ రాష్ట్రనికి చేసిన అన్యాయానికి నిరసనగా చేపట్టిన ఒక్కరోజు దీక్షకు మద్దతుగా వీరంతా నల్లదుస్తులు దరించి, నిరసన దీక్ష చేపట్టారు. జిల్లా పార్టీ నాయకులు బుద్ద నాగజగదీష్, డాక్టర్ సత్యవతి, పలక సత్య నారాయణ, యల్లంకి సత్తిబాబు, పాలిమేర ఆనంద్ తదితరులు దీక్షలో పాల్గొన్నారు. ఈసందర్భంగా నాగ జగదీష్ మాట్లాడుతూ కేంద్రం రాష్ట్రంపై కుట్ర రాజ కీయాలకు పాల్పడడం అన్యాయమన్నారు. చంద్రబాబు దర్మపోరాట దీక్షకు ప్రతీ ఒక్కరూ సంఘీభావం తెలియజేయాలన్నారు. కేంద్రం నిధులు విడుదల చేయకుండా, నిర్లక్ష్యం చేయడం తగదన్నారు. ఇచ్చిన నిధులలో కూడా వెనక్కితీసుకోవడం అన్యాయమన్నారు.

పోలవరం ప్రాజెక్టు, నీతి అయోగ్ సిఫార్స్‌లను పక్కనపెట్టి విశాఖ రైల్వే జోన్ ఇవ్వకుండా, దగా చేయడం ప్రజలు గమనిస్తున్నారని రానున్న రోజుల్లో బిజెపి ప్రభుత్వానికి తగిన బుద్ధి చెప్పడం కాయమన్నారు. నియంతలా వ్యవహరిస్తున్న ప్రధాన మంత్రి మోడీ తగిన మూల్యం చెల్లించక తప్పదని హెచ్చరించారు.

ఈ కార్యక్రమంలో వెంకటసత్యనారాయణ గణేష్, మల్లేశ్వరరావు, పద్మ, రాజు, నాయుడు, సతీష్, వేదుల సూర్యప్రభ, తాళ్లపు నాయుడు, కుప్పిలి జగన్ తదితరులు పాల్గొన్నారు.

కవి సమయం

## 'ధరలు ధరువు'

సరైనదా...? సరికానిదా...?
ధరలు ధరువు బరువనీ...
దినం వారి జీవనలో, కూలివాళ్ళు యెలాగనీ...? "స"
ఏమియీ పాలననీ....
సర్కారులు దిగజారుడు తనమనీ...
అడకత్తిరి నొక్కుల్లో, కూలివాళ్ళు జనమనీ...
పుష్టిగ తిండికి నోచుకోలేరనీ... "స"
భాగ్యాలు పుడమిన ఇలాగే మనీ...
సిరిభారతి నేలన యిలాగేలనీ...
పందెంలా పోట్లాటలు పదవులకే...
ఎంతైనా ఖర్చుకి వుందనీ... "స"
దోపిడి వర్గానికి రాజ్యమా...?
బుర్రకొట్టి సంపాదన న్యాయమా...?
ఏమేమి చెపుతారు కాలయాపనా...?
చెప్పినవి యెంతొరకు జరిగెననీ...? "స"
బజారు సంచికి డబ్బేమిన్నా...
ధనమున్న వారికి గొప్ప కాదు, సుమా...
ఒక్కరైన బిడ్డకు - తిండెంతుంది?
తిండిలోన సత్తువే - లేదంటుంది? "స"
ఎన్నెన్నో చూస్తేనే -కడుపు నిండునా...?
కడుపు నిండే రోజులు - ఎప్పుడొచ్చునా...? "స"

... రచయిత
మజ్జి శ్యామసుందరరావు
సెల్ నెం: 9290839512

# పంచాంగం

మాసం : పుష్య; తిథి : సప్తమి ఉ.11.07; భరణి సా.5.51; రా.తె.వ.5.54ల | మంగళవారం 12-02 -2019

**మేషం** : కోళ్ళ, గొఱ్ఱె, పాడి పరిశ్రమ రంగాలలో వారికి పురోభివృద్ధి కానవస్తుంది. ఖర్చులకు సరిపడు ఆదాయం సమకూర్చుకుంటారు. మీ శ్రమకుతగిన ప్రతిఫలం కానవస్తుంది. ఉద్యోగస్తులకు అధికారులతో అవగాహన లోపం, తోటివారి సహకారం లభిస్తుంది. **వృషభం** : నిరుద్యోగులు, వృత్తులు, ప్రింటింగ్ రంగాల వారికి ఆశాజనకం. మీ శ్రీమతి వైఖరి ఆగ్రహం కలిగిస్తుంది. మీ సోదరుల తీరు మీకెంతో మనస్తాపం కలిగిస్తుంది. ఆత్మీయులకు, చిన్నారులకు విలువైన కానుకలందిస్తారు. వైద్యులు విజయవంతంగా శస్త్రచికిత్సలు పూర్తి చేస్తారు. **మిథునం** : చిట్స్, ఫైనాన్స్, రియల్ ఎస్టేట్ రంగాల వారికి కొత్త ఆలోచనలు స్ఫురిస్తాయి. కొంతమంది మీ వ్యాఖ్యలను అపార్థం చేసుకుంటారు. ఎంతో శ్రమించిన మీదట గాని అనుకున్న పనులు పూర్తి కావు. స్త్రీలు అభిప్రాయాలకు ఆమోదం లభించదు. **కర్కాటకం** : విద్యార్థులు ప్రేమ వ్యవహారాల్లో ఇబ్బంది లెదుర్కోవలసి వస్తుంది. చిన్ననాటి మిత్రులను కలుసుకుంటారు. రాజకీయ, పారిశ్రామిక రంగాల వారికి అన్ని విధాలా యోగదాయకమైన కాలం. రాజకీయ నాయకులు తరచూ సభలు, సమావేశాల్లో పాల్గొంటారు. పండ్లు, పూల, కొబ్బరి వ్యాపారులకు అనుకూలమైన కాలం. **సింహం** : ఒక వ్యవహారం నిమిత్తం ప్లీడర్లతో సంప్రదింపులు జరుపుతారు. ఉద్యోగంలో శ్రమకు నైపుణ్యతకు మంచి గుర్తింపు లభిస్తుంది. కుటుంబీకుల మధ్య ఆసక్తిరకమైన విషయాలు చర్చకు వస్తాయి. అనుకున్న పనులు కాస్త ఆలస్యమైనా కంగారు పడకండి. **కన్య** : పాత మిత్రుల కలయిక సంతృప్తినిస్తుంది. తలపెట్టిన పనులలో విఘ్నాలు, చీటికి మాటికి అసహనం ఎదుర్కొంటారు. మీ జీవిత భాగస్వామి సలహా పాటిస్తారు. వస్త్రాలు, విలువైన వస్తువులు సమకూర్చుకుంటారు. దైవ కార్యక్రమాలలో పాల్గొంటారు. మీ సంతానం విద్య, వివాహ విషయాల పట్ల శ్రద్ధ కనబరుస్తారు. **తుల** : మీ కావలసిన వస్తువులు లేక పత్రాలు కనిపించకుండా పోయే ఆస్కారం ఉంది. స్త్రీలకు ఆరోగ్యంలో చికాకులు తప్పవు మెళకువ వహించండి. మీ వ్యక్తిగత భావాలకు మంచి స్ఫురణ లభిస్తుంది. ఫాన్సీ, కిళ్ళీ, కిరాణా రంగాలలో వారికి అనుకూలం. ఐరన్, సిమెంటు, కలప, ఇనుము, ఇసుక, ఇటుక వ్యాపారస్తులకు లాభదాయకం. **వృశ్చికం** : ఉపాధ్యాయులకు యాజమాన్యం ఒత్తిడి అధికం. ప్రముఖుల సహకారంతో ఒక వ్యవహారం సానుకూలమవుతుంది. ప్రింటింగ్ రంగాల వారికి బకాయిలు వసూళ్ళలో శ్రమాధిక్యత, ప్రయాసలు తప్పవు. కష్ట సమయంలో మిత్రులు అండగా నిలుస్తారు. ముఖ్యుల కోసం షాపింగ్ చేస్తారు. వృత్తులు వారికి సామాన్యం. **ధనుస్సు** : మీరంటే అందరికీ గౌరవం ఏర్పడుతుంది. ఆర్థిక పరిస్థితి ప్రోత్సాహకరం. వృత్తి విద్యా కోర్సులో రాణిస్తారు. మిమ్మల్ని తక్కువ అంచనావేసే వారు మీ సహాయం అర్థిస్తారు. బంగారం, వెండి, లోహ రంగాలలో వారికి మందకొడిగా వుండగలదు. **మకరం** : దేవాలయ, విద్యాసంస్థలకు దాన ధర్మాలు చేయుట వలన మీ కీర్తి ప్రతిష్ఠలు ఇనుమడిస్తాయి. ప్రముఖులకు కానుకలు, శుభాకాంక్షలందించి వారిని ప్రసన్నం చేసుకుంటారు. ఆదాయం సంతృప్తికరంగా ఉంటుంది. విద్యార్థులకు నిరుత్సాహం కానవస్తుంది. వాహనం నడుపునపుడు మెలకువ, ఏకాగ్రత చాలా అవసరం. **కుంభం** :భాగస్వామిక చర్చల్లో కొత్త విషయాలు చోటు చేసుకుంటాయి. స్త్రీలతో సంభాషించేటపుడు ఓర్పు, సంయమనం పాటించండి. బ్యాంకింగ్ వ్యవహారాలలో మెళకువ అవసరం. ఏదైనా స్థిరాస్తి అమ్మకం చేయాలనే మీ ఆలోచన మరి కొంత కాలం వాయిదా వేయడం మంచిది. **మీనం** : ఆర్థిక పరిస్థితి ప్రోత్సహకరంగా ఉంటుంది. షేర్ వ్యాపారస్తులకు ప్రోత్సాహం కానవచ్చును. పదవీ స్వీకారాలకు, వృత్తివ్యాపారాల్లో కొత్త వ్యూహాలు అమలుకు అనుకూలమైన రోజు. వ్యవసాయ, ఎగుమతి, దిగు మతులు లాభిస్తాయి. ఒక కార్యం నిమిత్తం దూర ప్రయాణం చేయవలసి వస్తుంది. పాత రుణాలు తీరుస్తారు.

### ప్రజలకు ప్రజలకు అఖిలపక్ష నాయకులతో

# పోలీస్ అధికారుల సమావేశం



ములగాడ: రానున్న ఎన్నికలను దృష్టిలో పెట్టుకొని నగర పోలీస్ కమిషనర్ ఆదేశాల మేరకు సోమవారం మల్కాపురం ఎసిపి కార్యాలయం వద్ద అఖిలపక్ష నాయకులు లైన వై ఎస్ ఆర్ సి పి టిడిపి కాంగ్రెస్ జనసేన సిపిఐ సిపిఎం మరియు ఇతర పార్టీల నాయకులు హాజరైన ఈ సమావేశంలో ఏసిపి రంగ రాజు సి ఐ లంక భాస్కరరావు మాట్లాడుతూ గత 2014 ఎన్నికల్లో ఇటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ఎన్నికలు ప్రశాంతంగా జరిగేలా ఎటువంటి కేసులు నమోదు కాకుండా పోలీసులు జాగ్రత్తలు తీసుకున్నారని వీటికి పార్టీలన్నీ సహకరించాయని రాబోయే సార్వత్రిక ఎన్నికల్లో కూడా ప్రజలకు ఇటువంటి ఇబ్బందులు కలగకుండా ప్రశాంతంగా ఓటు హక్కులు వినియోగించేలా ప్రతి పార్టీ నాయకులు సహకరించాలని ఇందుకు విరుద్ధంగా ఒక్క నాయకులైన చట్టాన్ని ఉల్లంఘిస్తే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు ఈ సమావేశంలో ఎస్సై రాంబాబు మరియు పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

### ఐదోరోజుకు చేరిన

## ప్యాకేజీ కోసం రిలే నిరాహారదీక్షలు



అచ్యుతాపురం : ఏపిఐఐసి ప్యాకేజీ కోసం జనసేన, సిపిఎం అధ్వర్యంలో పూడి మడక మత్స్యకారులు చేపట్టిన రిలే నిరాహార దీక్షలు సోమవారంకు ఐదోరోజుకు చేరుకుంది .ఈ రిలే నిరాహారదీక్షలో పాల్గొన్న యలమంచిలి నియోజకవర్గ జనసేన నాయకులు సుందర విజయకుమార్ పాల్గొని మత్స్యకారులకు అండగా ఉంటామన్నారు .

### మహిళలకు టి.వి.ఎస్.మోపెడ్ లు పంపిణి

భీమునిపట్నం: స్థానిక గంటా క్యాంపు కార్యాలయం వద్ద భీమిలి మండలంలో ఉన్న దాకమర్రి, మజ్జివలస తాటితూరు, దేశీయ మత్స్యకార మహిళలు సుమారు పదమూడు మందికి టి.వి.ఎస్ మోపెడ్‌లు నియోజకవర్గ ఇన్ చార్జ్ విజయ్ బాబు, యం.పి.పి యరబాల క ృష్ణవేణి అనిల్ ప్రసాద్, జడ్పీటీసీ అప్పారావు,ఎఫ్.డి.ఓ శ్రీనివాస్‌లు లబ్ధిదారులకు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమం లో భీమిలి డివిజన్ ప్రెసిడెంట్ గంటా నూకరాజు, తగరపువలస డివిజన్ ప్రెసిడెంట్ కొప్పల రమేష్ , మండల పార్టీ అధ్యక్షుడు డిఏఎన్ రాజు, గాడు అప్పలనాయుడు, పాసి నర్సింగరావు, గొలగాని నరేంద్ర కుమార్, రవ్వ వెంకటరావు, నాయకులు పాల్గొన్నారు.

# ముఖ్యమంత్రికి అనకాపల్లి నేతలు సంఘీభావం

అనకాపల్లి : పట్టణంలోని నెహ్రూచౌక్‌లో తెలుగుదేశంపార్టీ కార్యకర్తలు, నాయకులు నిరసన దీక్ష చేపట్టారు. సోమవారం ఢిల్లీలో ముఖ్యమంత్రి ప్రత్యేక హోదా విభజన హామీల అమలులో కేంద్ర ప్రభుత్వం ఆంధ్రప్రదేశ్ రాష్ట్రనికి చేసిన అన్యాయానికి నిరసనగా చేపట్టిన ఒక్కరోజు దీక్షకు మద్దతుగా వీరంతా నల్లదుస్తులు దరించి, నిరసన దీక్ష చేపట్టారు. జిల్లా పార్టీ నాయకులు బుద్ద నాగజగదీష్, డాక్టర్ సత్యవతి, పలక సత్యనారాయణ, యల్లంకి సత్తిబాబు, పాలిమేర ఆనంద్ తదితరులు దీక్షలో పాల్గొన్నారు. ఈసందర్బంగా నాగజగదీష్ మాట్లాడుతూ కేంద్రం రాష్ట్రంపై కుట్ర రాజకీయాలకు పాల్పడడం అన్యాయమన్నారు. చంద్రబాబు దర్మపోరాట దీక్షకు ప్రతీ ఒక్కరూ సంఘీభావం తెలియజేయాలన్నారు. కేంద్రం నిధులు విడుదల చేయకుండా, నిర్లక్ష్యం చేయడం తగదన్నారు. ఇచ్చిన నిధులలో కూడా వెనక్కితీసుకోవడం అన్యాయమన్నారు. పోలవరం ప్రాజెక్టు, నీతి అయోగ్ సిఫార్స్‌లను పక్కనపెట్టి విశాఖ రైల్వే జోన్ ఇవ్వకుండా, దగా చేయడం ప్రజలు గమనిస్తున్నారని రానున్న రోజుల్లో బిజెపి ప్రభుత్వానికి తగిన బుద్ధి చెప్పడం కాయమన్నారు. నియంతలా వ్యవహరిస్తున్న ప్రధాన మంత్రి మోడీ తగిన మూల్యం చెల్లించక తప్పదని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో వెంకటసత్యనారాయణ గణేష్, మల్లేశ్వరరావు, పద్మ, రాజు, నాయుడు, సతీష్, వేదుల సూర్యప్రభ, తాళ్లపు నాయుడు, కుప్పిలి జగన్ తదితరులు పాల్గొన్నారు.

### డిడి అకస్మిక పర్యటన

కొయ్యూరు : పదో తరగతి విద్యార్థులు 100శాతం ఉత్తీర్ణత సాధించాలని గిరిజన సంక్షేమ డిప్యూటి డైరెక్టర్ జి.విజయకుమార్ అన్నారు. మండలంలో సోమవారం రావణాపల్లి, పి.మాకవరం, నడింపాలెం, శరభన్నపాలెం, కొమ్మిక గిరిజన సంక్షేమ పాఠశాలలను తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయన సిబ్బందితో మాట్లాడుతూ పదో తరగతి ఉత్తీర్ణత 100శాతం రావాలన్నారు. వెనుకబడిన విద్యార్థులపై ఎక్కువ శ్రద్ధ తీసుకోవాలన్నారు. మెనూ సక్రమంగా పెడుతున్నారా అని విద్యార్థినులను అడిగి తెలుసుకున్నారు. మెనూ సక్రమంగా పెట్టకపోతే చర్యలు తీసుకుంటామన్నారు. ఈ కార్యక్రమంలో సంబంధిత పాఠశాలల హెచ్‌ఎంలు, వార్డెన్లు, సిబ్బంది పాల్గొన్నారు.

రోజుకి రూ. 25/- మాత్రమే
Size 1x3
విజయభాను క్లాసిఫైడ్స్
Minimum 7 days
సంప్రదించవలసిన ఫోన్ నెంబర్ : 2564353, 2560004

# కాలువ ఆక్రమణ తొలగింపు

ఎస్.రాయవరం : ఎన్నాళ్లగానో ఎదురు చూస్తున్న అడ్డురోడ్డు కాలువల కల సాకారం కానుంది.అడ్డురోడ్డులో కాలువల నిర్మాణానికి ఆర్అండ్బి అధికారులు ఆక్రమణల తొలగింపు ప్రక్రియ చేపట్టారు. అడ్డురోడ్డు కొత్త జాతీయ రహదారి నుండి రేవుపోలవరం వరకు తొమ్మిది కిలోమీటర్ల రోడ్డు జాతీయ రహదారి నుండి తిమ్మాపురం ఆదర్శ కాలేజీ వరకు ఇరువైపుల నాలుగు అడుగుల వెడల్పయిన కాలువ నిర్మాణానికి ఎమ్మెల్యే అనిత రూ.15 కోట్లతో ప్రతిపాదనలు పంపి నిధులు రప్పించారు. రోడ్డు పనులు శరవేగంగా ముగించిన కాంట్రాక్టర్ కాలువల నిర్మాణానికి ఆక్రమణలు అడ్డురావడంతో పనులు ప్రారంభించలేదు. గతంలో మాదిరి నిధులు వెనక్కి పోయే పరిస్థితి ఏర్పడడంతో ఆక్రమణ దారుల నుండి ఎటువంటి ఒత్తిళ్లు వస్తాయో తెలియక పనులు నిలిపినట్లు తెలిసింది. స్థానిక ఎమ్మెల్యే అనిత ఆదేశాలతో ఆర్అండ్బి అధికారులు కొలతలు చేసి, ఆక్రమణలు తొలగించేందుకు ఉపక్రమించడంతో కాలువ పనులను కాంట్రాక్టర్ చేపట్టినట్లు ఆర్అండ్బి ఎఇ సత్యవాణి తెలిపారు. కాలువ నిర్మాణ పనులను వర్క్ఇన్స్పెక్టర్ సింహాద్రిరాజు పర్యవేక్షిస్తున్నారు.



**ఆంధ్రప్రదేశ్ కు ప్రత్యేకహోదా మరియు విశాఖకు రైల్వేజోన్ ప్రకటించాలని ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుఢిల్లీలో చేపట్టిన ధర్మపోరాట దీక్షకు మద్దతుగా విశాఖపట్నం ఉత్తర నియోజకవర్గంలో నిరసన దీక్షలు చేపడుతున్న స్వాతి కృష్ణారెడ్డి తదితరులు**

# చంద్రన్న పెళ్ళి కానుక



భీమునిపట్నం : భీమిలి డివిజన్ 22వార్డు ఎగువపేటలో వివాహం చేసుకున్న చింతకాయల కృష్ణవేణి, వాసుపిల్లి రవి, అదేవిధంగా 27వవార్డు సంగివలసలో వివాహం చేసుకున్న నెల్లి సంతోషికుమారి,చింతకాయల ముత్యాలరావు లకు చంద్రన్న పెళ్ళి కానుకగా ఒక్కొక్కరికి.35 వేలు భీమిలి డివిజన్ టీడీపీ అధ్యక్షులు గంటానూకరాజు, అందజేశారు. ఈ సందర్భంగా నూకరాజు మాట్లాడుతూ పేద ప్రజలకోసం ఎన్నో సంక్షేమ పథకాలు అమలు జరిగాయుని ఇచ్చిన హామీలే కాకుండా ఇవ్వని హామీలు కూడా అమలు అయ్యాయని అందులో భాగంగా నే చంద్రన్న పెళ్ళికానుక అని తెలిపారు. ఆడపిల్లల కు పెళ్ళి చేయాలంటే ప్రతీ తల్లి తండ్రులకు భారంగా నే ఉంటుందనీ,అలాంటి వారికి ఆదుకోవాలని ఈ పథకం చంద్రబాబు నాయుడు పెట్టినట్లు తెలిపారు.ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు కాసరపు నాగరాజు, పెంటపల్లి యోగీశ్వర్రావు,మారోజు సంజీవ్ కుమార్, ఊళ్ళ. దుర్గారావు, రాము కళ్యాణ మిత్ర ఎల్మాజీ తదితరులు పాల్గొన్నారు.

## పేద వధూ వరులకు కె.కె.రాజు పెళ్ళి కానుక

విశాఖపట్నం, వై.యస్.ఆర్.కాంగ్రెస్ పార్టీ విశాఖ ఉత్తర నియోజకవర్గ సమన్వయకర్త లిశ్రీ కె.కె.రాజు 31 వార్డు కు చెందిన జ్యోతి, దిలీప్ నూతన వధూ వరులకు 5000 రూపాయిలు పెళ్ళి కానుకగా అందజేశారు. ఈ కార్య క్రమంలో 31 అధ్యక్షులు షేఖ్. జుబేర్, నాగమణి తదితరులు పాల్గొన్నారు.

కావలెను
MATHS FACULTY
VI th X th Class
Evining 6 to 8 PM
TPT Colony,
Seethammadhara
Visakhapatnam - 13
9182876798

# మీకోసం అర్జీల పరిష్కారం వేగవంతం

## ఆర్డీవో విశ్వేశ్వరరావు

నర్సీపట్నం : మీకోసం కార్యక్రమంలో దాఖలైన అర్జీలను వేగంగా పరిష్కరించాలని రెవిన్యూ డివిజనల్ అధికారి వి.విశ్వేశ్వరరావు అధికారులను ఆదేశించారు. సోమవారం సబ్ కలెక్టర్ కార్యాలయం లో నిర్వహించిన కార్యక్రమంలో ఆయన ప్రజల నుండి విన తులు, ఫిర్యాదులు స్వీకరించారు. 1987 భవన నిర్మాణ కార్మిక సంక్షేమ చట్టం ద్వారా కార్మికులకు పెన్షన్లు, ప్రమాద బీమా, పనిముట్లకు రుణాలు, వారి పిల్లలకు ఉపకార వేతనాలు అందజేయాలని కోరుతూ భవన నిర్మాణ కార్మిక సంఘం డివిజనల్ కార్యదర్శి అడిగర్ల రాజు, కిల్లాడ రామమూర్తి తదితరులు ఆర్డీవోకు దరఖాస్తు సమర్పించారు. నర్సీపట్నం మునిసిపాలిటి 27వ వార్డు కు చెందిన మాకిరెడ్డి గంగరాజు తనకు వృద్ధాప్య పింఛన్ ఇప్పించాలని కోరుతూ దరఖాస్తు చేసుకున్నారు.



మీ కోసంలో దరఖాస్తులు స్వీకరిస్తున్న ఆర్డీవో

రోలుగుంట మండలం తమరానపాలెం గ్రామానికి చెందిన తమరాన రామునాయుడు తనకు ఐదు ఎకరాల భూమి ఉందని తన పింఛను నిలిపివేశారని...

తనకు గల భూమి యొక్క వివరాలను ఎంపీడీవో కు సమర్పించానని, తనకు న్యాయం చేసి వృద్ధాప్య పింఛన్ పునరుద్ధరించాలని దరఖాస్తు చేసుకున్నారు. నాతవరం మండలం మర్రిపాలెం గ్రామానికి చెందిన ఎలిసెట్టి చంద్రమ్మ తనకు గొలుగొండ మండలం వనపర్తిలో గల భూమిని జంపా భీమరాజు ఆక్రమించుకున్నారని చారణ జరిపి తనకు న్యాయం చేయాల్సిందిగా కోరుతూ దరఖాస్తు సమర్పించారు.

# కనకమ్మ ఆలయంలో రూ.86.25 లక్షలతో అభివృద్ధి పనులు



విశాఖపట్నం : చినవాల్తేరులో వెలసిన శ్రీ కనకమహాలక్ష్మి దుర్గ అమ్మవారి ఆలయంలో పలు అభివృద్ధి కార్యక్రమాలకు భూమి పూజ చేశారు. సుమారు రూ.86.25 లక్షలతో ఆలయంలో పలు నిర్మాణాలు చేపట్టడానికి చర్యలు చేపట్టారు. రూ.45 లక్షల దేవాదాయ నిధులతో ఆలయ ముఖ మండపం, నిర్మాణంతో పాటు ధ్వజస్తంభం, కాలక్షేప మండప నిర్మాణానికి నిధులు కేటాయించినట్లు ఆలయ ఛైర్మన్ చెల్లుబోయిన గణ రమేష్, ఈవో ప్రసాద్లు తెలిపారు. కొబ్బరికాయ కొట్టి భూమి పూజ చేశారు. శాసనసభ్యులు వెలగపూడి రామకృష్ణ బాబు రూ.41.25 లక్షల ప్రత్యేక నిధుల ద్వారా ఆలయంలో పలు ప్రత్యేక అభివృద్ధి కార్యక్రమాలకు భూమి పూజ చేశారు. తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు పీతల అమ్ఁంద్ర, మాజీ కార్పొరేటర్లు సిమ్మా భూలక్ష్మి, భాస్కరరావు, మహమ్మదీయ మసీదు అధ్యక్షుడు గౌస్, ఆలయ ప్రధాన అర్చకులు వెంకటేశ్వరమ్మ, ఆలయ ధర్మకర్తల మండలి తదితరులు పాల్గొన్నారు.

# కళాకారులకు ఫించన్లు పెంచడం హర్షనీయం



విశాఖపట్నం : అన్ని రంగాల్లో ఎంతో వెనుకబడి ఉన్న కళాకారులకు రాష్ట్ర ప్రభుత్వం రాష్ట్ర ప్రభుత్వం పింఛన్లను రెట్టింపు చేయడం ఎంతో అభినందనీయమని ఆంధ్రప్రదేశ్ నాటక అకాడమీ సభ్యులు చలసాని కృష్ణప్రసాద్, హేమ వెంకటేశ్వరులు ప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలిపారు. వీజెఎఫ్ ప్రెస్క్లబ్లో సోమవారం ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కళారంగానికి సేవ చేస్తున్న కళాకారులకు రాష్ట్ర ప్రభుత్వం గుర్తించి తమకు ప్రస్తుతం తమకు ప్రభుత్వం ఇస్తున్న రూ.1,500ను మూడు వేలకు పెంచుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు ఉత్తర్వులు జారీ చేయడం వల్ల తమకు ఎంతో గర్వంగా ఉందని అన్నారు. ఈ ఉత్తర్వులు విడుదల చేయడం వల్ల రాష్ట్రంలోని కళాకారులు, కళాసంస్థలు, నాటక సమాజాలు ఎంతో ఆనందంగా ఉన్నట్లు ఆయన తెలిపారు. అనంతరం బాదంగీర్ సాయి మాట్లాడుతూ జిల్లాలో ఎంతో మంది కళాకారులు ఉన్నప్పటికీ 200మంది మాత్రమే పింఛన్లు పొందుతున్నారన్నారు. ఇప్పటికైనా జిల్లాలోని అర్హులైన 58 సంవత్సరాలు నిండిన ప్రతి కళాకారుడు పింఛన్లకు దరఖాస్తు చేసుకోవాలని ఆయన విజ్ఞప్తి చేశారు.

# పలు అభివృద్ధి పనులకు మంత్రి అయ్యన్న శంకుస్థాపనలు

నర్సీపట్నం : రోడ్లు భవనాల శాఖ మంత్రి చింతకాయల అయ్యన్న పాత్రుడు మంగళవారం నర్సీపట్నంలో పలు అభివృద్ధి పథకాలకు శంకుస్థాపన చేయనున్నారు. రూ.142 కోట్ల 76 లక్షలతో పట్టణానికి తాగునీరు అందించే భారీ మంచినీటి పథకానికి మంత్రి శంకుస్థాపన చేస్తారు. రూ.23కోట్ల44 లక్షల వ్యయంతో సిబిపి పథకంలో పట్నంలో సిసి రోడ్లు, కాలువలు, కల్వర్టులు, డ్రైన్ల నిర్మాణం మొదలైన పనులకు శంకుస్థాపన చేస్తారు. రూ.1కోటి రూపాయలతో ఉత్తర వాహిని వద్ద పార్కు నిర్మాణం, రూ.1 కోటి25 లక్షలతో కొత్తవీధి స్మశాన వాటిక, రూ.3 కోట్ల 75 లక్షలతో మురికినీటిని శుద్ధి పరచే ప్లాంట్ నిర్మాణం మొదలైనవన్నీ ఇందులో ఉన్నాయి. అంతేకాకుండా రూ.40 లక్షలతో కాపు కమ్యూనిటీ హాలు, రూ.25 లక్షలతో బిసి కమ్యూనిటీ హాల్ లకు కూడా శంకుస్థాపన చేయనున్నారు. తహశీల్దార్ కార్యాలయం ఆవరణలో శంకుస్థాపన అనంతరం జరిగే బహిరంగసభలో మంత్రి పాల్గని ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కులను, కుంకుమ చెక్కులను లబ్ధిదారులకు అందజేస్తారు.

# డైట్లో పూర్వ విద్యార్ధుల కలయిక

భీమునిపట్నం : భీమిలి డైట్ లో 1999-2000 లో సుమారు 18 ఏళ్ళ కిందట ఉపాధ్యాయ శిక్షణ పొందిన విద్యార్ధిని విద్యార్థులు ప్రస్తుతం వివిద వృత్తుల్లో ఉన్నవారు ఆదివారం వారు చదువుకున్న చోట కలుసుకున్నారు.నాటి జ్ఞాపకాలతో ఉత్సాహంగా గడిపారు. అనంతరం అప్పటి అధ్యాపకులను సిబ్బంది దాలి గురువులు, లక్ష్మణరావు, సాంబమూర్తి,నళిని,లను సిబ్బంది ముత్యాల రావు ఆనందరెడ్డి,లను ఘణంగా సన్మానించారు. డైట్ కళాశాల అవరణ లో ఏర్పాటు చేసిన సర్వేపల్లి రాదాకృష్ణ విగ్రహాన్ని ప్రారంభించారు. ఇంకా పలు సేవా కార్యక్రమాలు చేపడతామని పూర్వ విద్యార్థుల తెలిపారు. ఈ కార్యక్రమానికి ప్రిన్సిపల్ టి.కె.వి. సత్యనారాయణ అద్యక్షత వహించారు,పూర్వ విద్యార్థుల కన్వీనర్ లు ఎం.రమాదేవి, సభ్యులు కె.పి సారది, జే.శంకర్, రాంబాబు, కోటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.



**ప్లాస్టిక్ కవర్లు వద్దు... క్లాత్ బ్యాగులే ముద్దు అంటూ ఎస్బీఎస్ఆర్ ఛారిటబుల్ ట్రస్ట్, ఎన్ఎల్వీఎం ఎంసీఏ సొసైటీ ప్రతినిధులు ఎంవీపీ కాలనీ రైతు బజార్లో వినియోగదారులకు 2000 క్లాత్ బ్యాగులు ఉచితంగా పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో రైతుబజార్ ఎస్టేట్ ఆఫీసర్ తోట లింగమూర్తి, ఎన్రిచ్ ఫౌండర్ అండ్ ప్రెసిడెంట్ తిలక్ పట్నాయక్, స్వచ్ఛ సేవకుడు సత్యకుమార్, సత్తి యువసేన సభ్యులు తదితరులు పాల్గొన్నారు.**

# సబ్బవరం తహశీల్దార్గా కె.రమాదేవి



సబ్బవరంయ : సబ్బవరం నూతన తహశీల్దార్గా కె.రమాదేవి సోమవారం బాధ్యతలు స్వీకరించారు. ఈమె రావికమతం కార్యాలయంలో తహశీల్దార్గా పనిచేసి సబ్బవరం బదిలీలో వచ్చారు. ఇక్కడ పనిచేసిన తహశీల్దార్ పి.రామారావు విజయనగరం జిల్లా కురుపాంకు బదిలీఅయ్యారు. ఈ సందర్భంగా తహశీల్దార్ రమాదేవి మాట్లాడుతూ తన బాధ్యతలను సక్రమంగా నిర్వహిస్తానని తెలిపారు.ప్రభుత్వ భూములను ఆక్రమిస్తే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

# ఉచిత కంటి పరీక్షలు

విశాఖపట్నం : వై.యస్.ఆర్.కాంగ్రెస్ పార్టీ విశాఖపట్నం పార్లమెంట్ నియోజకవర్గ సమన్వయకం సత్యనారాయణ ఆధ్వర్యంలో సోమవారం 39వవార్డు, అంబేద్కర్ కోలనిలో ఉచిత కంటి పరీక్షలు, ఆపరేషన్ మరియు కళ్ళ అద్దాలు, మందులు పంపిణీ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యకరమానికి ముఖ్య అతిథిగా విశాఖ ఉత్తర నియోజకవర్గ సమన్వయకర్త కె.కె.రాజు, రాష్ట్ర కార్యదర్శి సనపలచంద్రమౌళి, 39 వార్డు అధ్యక్షురాలు పి.సునీత,రేయి.వెంకటరమణ, విశ్వనాథ రాజు, కృష్ణారావు మాస్టర్, యం.శ్రీనివాసరావు, లత, రత్న, శరత్, వెంకట్, దమయంతి, శ్రీనివాసరావు, మాలతి, శైలేష్, వై.సిద్ధార్థ రాజు,ౕె.చిన్న,బాబ్ జాన్, తదితరులు పాల్గొన్నారు.

## భీమిలి తహశీల్దార్గా పి.అమల



భీమునిపట్నం : భీమిలి మండల తహశీల్దార్ గా పని చేస్తున్న పి.వి.ఎల్.ఎన్ గంగాధర రావు విజయనగరం జిల్లాకు బదిలీ పై వెళ్ళారు. ఆయన స్థానం లో నూతన తహశీల్దార్ పఠ్రి. అమల భీమిలి తహశీల్దార్ కార్యాలయంనకు వచ్చారు. ఎన్నికల దృష్ట్యా ఈమె శ్రీకాకుళం నుంచి బదిలీ పై భీమిలి వచ్చారు. సోమవారం ఆమె బాధ్యతలు స్వీకరించారు.

# రహదారి విస్తరణ పనులు



మధురవాడ : జీవీఎంసీ 4 వ వార్డ్ పీఎంపాలెంలోని కార్ షెడ్ జంక్షన్ నుంచిలాస్ట్ బస్సు స్టాప్ వరకు గల ప్రధాన రహదారి విస్తరణ పనులు శరవేగంగాజరుగుతున్నాయి, పెరుగుతున్న వాహన రద్దీ దృష్ట్య కోటి యాభై లక్షలజీవీఎంసీ నిధులతో కిలోమీటర్ మేర 60 అడుగుల వెడల్పుగల రహదారిని 80అడుగులకు పెంచుతున్నారు, మరో ఐదు రోజులలో రహదారి పనులు పూర్తి చేసిప్రజలకు అందిస్తామని తెలిపారు.

**IN THE HONOURABLE COURT OF THE IIIrd ADDL.JUNIOR CIVIL JUDGE AT VISAKHAPATNAM.**
**O.S.175/2018**

**Between:**
**M/s.Varun Leasing,**
**Rep.by its Special Power of Attorney Holder,**
**Polipalli Appalaraju ...Plaintiff**
**And :**
**Telu Priyanka & 2 others ...Defendants**
**To,**
**D-2 : Telu Srinivasa Rao, S/o.Gangaraju, Hindu, aged 43 years, D.No.2-45, Chakali Street, Pedamishidiwada (Vill/Post) Parawada (Mdl), Visakhapatnam (Dist)-531019.**
**D-3: Telu Pydiraju, S/o.Venkataramana Hindu, aged 28 years, D.No.2-13, Chakali Street, Pedamishidiwada (Vill/Post) Parawada (Mdl),Visakhapatnam (Dist)-531019.**

Please take notice that the above named plaintiff has instituted the above suit against you. You are hereby summoned to appear in the above court in person or through a pleader duly instructed, and the matter stands posted to **25-02-2019 at 10.30 AM** for your appearance, in default of your appearance on that day the suit will be heard and determined in your absence basing on the material available in the Court.

**TULALA VENKATESWARA RAO**
**Advocate,**
**Visakhapatnam.**
**Cell No: 9985747149**

**IN THE HONOURABLE COURT OF THE IVth ADDL.JUNIOR CIVIL JUDGE AT VISAKHAPATNAM.**
**O.S.715/2018**

**Between:**
**M/s.Varun Finance,**
**Rep.by its Power of Attorney Holder,**
**P.N.D.H.Ranga Raju ...Plaintiff**
**And:**
**Anakapalli Suryakala & 2 others ...Defendants**

**NOTICE**

**To,**
**D-1 : Anakapalli Suryakala, W/o.Gowrisankar, aged 35 years, Block No-8, FF-4, Rajeev Gruha Kalpa,Marikavalasa, Ayyappa Kalyanamandapam, Madhurawada, Visakhapatnam - 530041.**
**D-2 : Anakapally Gowrisankar, S/o.Narayana Murthy, aged 40 years, Block No-8, FF-4,Rajeev Gruha Kalpa,Marikavalasa, Madhurawada, Visakhapatnam - 530041.**
**D-3 : Dadi Prakash, S/o.(Late) Ramana, FF-5, Block-23, aged 33 years, Rajeev GruhaKalpa, Marikavalasa, Near Ayyappa Kalyanamandapam, Madhurawada, Visakhapatnam - 530041.**

Please take notice that the above named plaintiff has instituted the above suit against you. You are hereby summoned to appear in the above court in person or through a pleader duly instructed, and the matter stands posted to **05-03-2019 at 10.30 AM** for your appearance, in default of your appearance on that day the suit will be heard and determined in your absence basing on the material available in the Court.

**TULALA VENKATESWARA RAO**
**Advocate,**
**Visakhapatnam.**
**Cell No: 9985747149**

**IN THE HONOURABLE COURT OF THE SENIOR CIVIL JUDGE AT RAJAM.**
**H.M.O.P.65/2018**

**Between:**
**Challa Srinivasa Rao, S/o.Manmadha Rao, aged 38 years, works inspector, A.P.T.D. Corporation, Srikakulam, New residing at Eswara Narayana Colony, Rajam Town, Rajam Post, Rajam Mandal, Srikakulam District. ...Petitioner**
**And :**
**Challa Laxmi, W/o.Srinivasa Rao, aged 36 years, House wife, R/at Peda Lagudu Village and Post, Araku Valley, Visakhapatnam District. Pin:531 149. ...Respondent**

**NOTICE**

**To**
**The Respondent :- Challa Laxmi, W/o.Srinivasa Rao, aged 36 years, House wife, R/at Peda Lagudu Village and Post, Araku Valley, Visakhapatnam District. Pin:531 149.**

Please take notice that the above named petitioner has instituted the above H.M.O.P. petition against you for decree of Divorce and other relief. You are hereby summoned to appear in the above court in-person or by pleader duly instructed and the matter in H.M.O.P. 65/2018 stands posted to **04-03-2019** at **10.30 A.M.,** for your appearance, in default of your appearance on that day, the petition will be heard and determined in your absence ex-parte as per law.

**J.APPALA NAIDU**
**Advocate,**
**Rajam.**
**Cell : 9515602155.**

# ప్రధాని మోడీకి కలం బహూకరణ



అమలాపురం: దేశ ప్రధాని నరేంద్రమోడీ గుంటూరు పర్యటనకు విచ్చేయగా, ఆయనకు బీజేపీ రాష్ట్ర అధికార ప్రతినిధి అమలాపురానికి చెందిన నల్లా పవన్‌కుమార్ ఘనస్వాగతం పలికారు. గన్నవరం ఎయిర్‌పోర్టులోని ప్రధాని మోడీకి పుష్పగుచ్చాని, కమలం, కలాన్ని బహూ కరించి స్వాగతం పలికారు. కమల వికాసంతోనే దేశ భవిష్యత్ ఆధారపడి ఉందని, రానున్న ఎన్నికల్లో బీజేపీ విజయానికి అందరూ పాటుపడా లని ఈ సందర్భంగా మోడీ ఉద్బోధించారు. ఈ సందర్భంగా మోడీ ప్రవేశపెట్టిన పలు అభివృద్ధి, సంక్షేమ పథకాల పట్ల ప్రధానికి పవన్ కృతజ్ఞతలు తెలిపారు. రానున్న ఎన్నికల్లో ప్రధాని మోడీ ప్రభం జనం సృష్టిస్తుందని నల్లా పవన్‌కుమార్ ధీమా వ్యక్తం చేసారు. మధ్యంతర బడ్జెట్‌లో నరేంద్రమోదీ సర్కారు పలు ప్రజాకర్షక పథకాలకు పెద్దపీట వేసిందని, ప్రధాని నరేంద్ర మోదీ నిర్ధేశించిన లక్ష్యాలు నెరవేరుస్తున్నారని అన్నారు. అనంతరం తిరుగు ప్రయాణంలో ప్రధాని మోడీకి భారతరత్న డాక్ట ర్ బి.ఆర్.అంబేద్కర్ జీవితపుస్తకాన్ని అందజేసారు.

# కాంగ్రెస్ సభ్యత్వాలు త్వరితగతిన పూర్తిచేయాలి

## - మంత్రి మల్లాడి క్రిష్ణారావు

యానాం: ఎఐసిసి అధ్యక్షులు రాహూల్‌గాంధీ ఇచ్చిన పిలుపుమేరకు కాంగ్రెస్ సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని త్వరితగతిన పూర్తిచేసేలా నాయకు లు, కార్యకర్తలు కృషిచేయాలని పుదుచ్చేరి ఆరోగ్యశాఖ మంత్రి మల్లాడి క్రిష్ణారావు పిలుపు నిచ్చారు. సోమవారం ఉదయం మంత్రి మల్లాడి స్వగృహంలో జరిగిన కాంగ్రెస్ కార్యకర్తల సమావేశంలో ఆయన మాట్లాడుతూ శక్తి కాంగ్రెస్ సభ్యత్వాల నంబర్‌కు వారియొక్క సెల్ ఫోన్ ద్వారా ఎవరికివారే నియోజకవర్గంలో ఉన్న ప్రతిఒక్క ఓటరిని కలిసి పూర్తిచేయాలని అలా పూర్తిచేసిన వారిలో అత్యధిక నమోద చేసిన అభ్యర్థులను నేరుగా ఢీల్లీ తీసుకువెళ్ళి రాహూల్‌తో మాట్లాడించే చర్యలు చేపడతా మన్నారు. కేంద్రంలో అన్ని రాజకీయ పార్టీల మద్ధతుతో కాంగ్రెస్ అధికారంలోకి వస్తుందని దీమా వ్యక్తంచేశారు. బిజెపితో ఉన్న మిత్ర పక్షాలు కూడా బిజెపీకి దూరంగా ఉంటున్నా యని ప్రధాని మోడి ప్రజా వ్యతిరేక విధానాలకు ప్రజలు రానున్న ఎన్నికలలో ఓటు ద్వారా తగిన బుద్ధి చెప్పడానికి సిద్ధంగా ఉన్నారన్నారు. ఇప్పటికే అనేక సర్వేలు బిజెపీ ఓడిపోతుందని ప్రకటిస్తున్నాయన్నారు. ప్రతి ఓటు కాంగ్రెస్‌కు వేసేలా నాయకులు కార్యకర్తలు కృషిచేయాలని పిలుపునిచ్చారు. పుదుచ్చేరి కాంగ్రెస్ ప్రభుత్వం చేస్తున్న అనేక కార్యక్రమాలను వివరించారు. యానాంలో జరుగుతున్న భారీ ప్రాజెక్టుల వివరాలను వెల్లడించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ మాజీ చైర్మన్ గిడ్ల చంద్రరావు, మాజీ వైస్ చైర్మన్ పి. సూర్యప్రకాష్, చీకట్ల సత్యనారాయణ, కె. గణపతి, పి. దేవప్రసాద్, చింతా వెంకటేశ్వర్లు, కె. స్వామి, టి. వెంకటరావు, ఎంఎ సిరాజ్జీన్, ఎంఎకె జిలాని, వందలాదిమంది కార్యకర్తలు పాల్గొన్నారు.

# రిఫరల్ ఆసుపత్రి వారిచే గ్రామీణ వైద్యులకు వైద్య విజ్ఞాన అవగాహన సదస్సు



అన్నవరం : తూ.గో జిల్లా బేసిక్ హెల్త్ కేర్ మెడికల్ ప్రాక్టీషనర్ అసోసియేషన్ గ్రామీణ వైద్యులకు రిఫరల్ ఆసుపత్రి వారిచే వైద్య విజ్ఞాన అవగాహన శిక్షణ తరగతులను ఆసుపత్రి చైర్మన్ స్లెషర్ బాబు ఆధ్వర్యంలో నిర్వహిం చారు. ఈ శిక్షణ తరగతులు డాక్టర్ సల్మాన్ రాజు, డాక్టర్ జె.పి.పల్ల, డాక్టర్ శ్రీమతి కృష్టినా లెప్రసీ, టిబి, ఎయిడ్స్, గుండె సంభంధమైన వ్యాదులుపై శిక్షణ ఇచ్చారు. ఈ శిక్షణ కార్య క్రమానికి ప్రత్తిపాడు, రౌతులపూడి, శంకవరం మండలాల గ్రామీణ వైద్యులు సుమారు 60 మంది హాజరైనారు. టిబి మందులపై అవగా హనను టిబి సూపర్వైజర్ చిరపరపు. మల్లేశ్వ రరావు, లెప్రసీపై ప్రసాద్ మరియు ఫిజియోధె రపిస్ట్ శ్రీనివాస్ తదితరులు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో బేసిక్ హెల్త్ కేర్ మెడికల్ ప్రాక్టీషనర్స్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షుడు కరెళ్ళ.గణపతిరావు, రాష్ట్ర సెక్రటరీ పదిలం.బెన్నబాబు, రాష్ట్ర కోశాధికారి యండపల్లి. నాగేశ్వరరావు, రాష్ట్ర ఉపాధ్యక్షుడు నీలాతి. ప్రసాద్, రాష్ట్ర జాయింట్ సెక్రటరీ లంక. గంగాధర్, రాష్ట్ర అభివృద్ధి కమిటీ చైర్మెన్ మల్లాడి.ఈశ్వరరావు, తూ.గో.జిల్లా గౌ.అధ్యక్షుడు అందే.చిట్టికొండ, ఉపాధ్యక్షుడు సతీష్, సెక్రటరీ వజ్రపు.వినోద్ కుమార్, కోశాధికారి ఆంద్ర. ప్రసాద్, యడ్ల.సత్యనారాయణ, మరియు వెంకట్రావు,శివ, రామకృష్ణ, ప్రసాద్, షేక్ ఆషిక్, సురేష్, సంగాడి.శ్రీను తదితరులు పాల్గొన్నారు.

### శ్మశానవాటికలుకు ప్రోసిడింగ్ పత్రాలు పంపిణీ

పరవాడ: పరవాడ మండలంలో 17 శ్మశాన వాటికలు ప్రోసీడింగ్ పత్రాలును సోమవారము ఎంపీపీ మాసవరపు అప్పలనాయుడు చేతులు మీదగా అందజేసారు. ఒక్కొక్క శ్మశానవాటికకు 14,00,000 రూపాయాలు అని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా తెలుగు యువత అర్గనైజింగ్ కార్యదర్శి వియ్యపుచిన్నా, ఇందల కొండలరావు తథితర్లు పాల్గొన్నారు.

### పరవాడ నూతన తహశీల్దార్‌గా సత్యం

పరవాడ: పరవాడ నూతన తహశీల్దార్‌గా బి.సత్యం సోమవారము బాధ్యతలు స్వీకరించారు. గతంలో శ్రీకాకుళం జిల్లా సిగడం మండలములో తహశీల్ధార్‌గావిదులు నిర్వర్తించేవారు. ఇక్కడ తహశీల్దార్ కె.వి.వి.శివ శ్రీకాకుళం బదిలీ అయ్యారు. అనంతరము నూతన తహశీల్ధార్ సత్యం మాట్లడు తూ ప్రభుత్వ భూమిని ఎవరైనా అక్రమించినా వారు ఎంతటివారైనా సహించేది లేదని అన్నారు.

# విద్యుత్ వినియోగదారుల సమస్యల పరిష్కార వేదిక (సిజిఆర్‌ఎఫ్)

విశాఖపట్నం: ఆంధ్రప్రదేశ్ తూర్పు ప్రాంత విద్యుత్ పంపిణీ సంస్థ పరిధిలో శ్రీకాకుళం, విజయనగరం, విశాఖపట్నం, తూర్పు మరియె పశ్చిమగోదావరి జిల్లాల విద్యుత్ వినియోగదారుల సమస్యల పరిష్కారానికి ప్రతినెల ప్రతి జిల్లాలో సదస్సులు ఏర్పాటు చేస్తున్నామని విద్యుత్ వినియోగదారుల సమస్యల పరిష్కార వేదిక (సిజిఆర్‌ఎఫ్) చైర్ పర్సన్, విశ్రాంతి జడ్జి దుంపల ధర్మారావు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో భాగంగా ఈ క్రింది తేదీలలో విశాఖపట్నం జిల్లా యలమంచిలి సబ్‌డివిజన్ ఆఫీస్ మరియు విజయనగరం జిల్లా, విజయనగరం - డి2 సబ్ సెక్షన్ ఆఫీసులో జరిగే సదస్సులో వినియోగదారులు నేరుగా పాల్గొని విద్యుత్ సంబంధిత సమస్యల వివరాలను చైర్ పర్సన్, సిజిఆర్‌ఎఫ్ కార్యాలయానికి లిఖిత పూర్వకంగా కూడా ఫిర్యాదు చేయవచ్చునని తెలిపారు. వినియోగదారుల సమస్యల వివరాలను పరిశీలించి, విచారణ జరిపి తగిన న్యాయం చేస్తామని తెలిపారు. ఈ సదస్సులలో చైర్‌పర్సన్ దుంపల ధర్మారావుతోపాటు సిజిఆర్‌ఎఫ్ కమిటీ సభ్యులు కె. బాలాజీ, టెక్నికల్ సభ్యులు పివి రమణారావు స్వతంత్ర్య సభ్యులు బాలాజీ ప్రసాద్ పాండే పాల్గొంటారు.

# పెద్దాపురం ఎం.ఆర్.ఓ.గా కె. గోపాలకృష్ణ



పెద్దాపురం: పెద్దాపురం మండల రెవెన్యూ అఫీసర్‌గా కె. గోపాలకృష్ణ సోమవారం వ ద వీ బా ధ్య త ల ు స్వీకరించారు. ఈయన ప్రస్తుతం కృష్ణా జిల్లా గన్నవరం నుండి బదిలీపై వచ్చారు. ఈయన ఇంతవరకు 10 సంవత్సరాలు నుంచి పదవీబాధ్యతలు నిర్వహిస్తు నేడు పెద్దాపురం ఎం.ఆర్.ఓ. బాధ్యతలు స్వీకరించారు. ఎన్నికలు రానున్న నేపధ్యంలో ప్రభుత్వ అధికారుల బదిలీలు నేపధ్యంలో గోపాలకృష్ణ ఇక్కడకు రావడం జరిగింది. ఈ సందర్భంగా కార్యాలయం సిబ్బంది ఆయనకు స్వాగతం పలికి ఆహ్వానించారు.

# సీఎం చంద్రబాబు నాయుడు దీక్షకు మద్దతుగా అచ్యుతాపురంలో దీక్షలు

అచ్యుతాపురం : సీఎం చంద్రబాబు నాయుడు ఢిల్లీలో చేపట్టిన ధర్మపోరాట దీక్షకు మద్దతుగా సోమవారం ఎంపీపీ రాజాన రమేష్ కుమార్ మండల కేంద్రమైన అచ్యుతాపురం నాలుగు రోడ్ల కూడలిలో పార్టీ నాయకులతో కలిసి దీక్షలు చేపట్టారు .ఎంపీపీ రాజాన రమేష్ కుమార్ మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వ నిరంకుశ వైఖరికి నిరసనగా ఢిల్లీలో సీఎం చంద్రబాబు నాయుడు చేపట్టిన ధర్మపోరాట దీక్షకు మద్దతుగా దీక్షలు చేపట్టామన్నారు. ఈ దీక్షలో మండల టిడిపి నాయుకులు కూండ్రపు వెంకునాయుడు ,కూనిశెట్టి రమణ ,కర్రి రమణ, గూడేల కనకారావు, కూండ్రపు సత్యనారాయణ, పుర్రె శ్రీనువాసరావు, మోటూరు సంజీవిరావు అదిక సంఖ్యలో నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

### విద్యార్థినుల పట్ల అసభ్యంగా ప్రవర్తిస్తే కఠినచర్యలు




యలమంచిలి: విద్యార్థినుల పట్ల ఎవరైన అసభ్యంగా ప్రవర్తిస్తే కఠిన చర్యలు తప్పవని యలమంచిలి శక్తిటీం ఇన్‌చార్జి అసిస్టెంట్ సబ్ఇన్‌స్పెక్టర్ రములమ్మ హెచ్చరించారు. సోమవారం సెయింట్ జుడ్స్ స్కూల్‌లో బాల బాలికలతో సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ బాలికలపై జరుగుతున్న దాడులు, బాలికల అక్రమ రవాణాను అరికట్టడం ఈ విభాగం యొక్క ముఖ్య ఉద్దేశ్యమన్నారు. ఎవరైన ఇటువంటి చర్యలకు పాల్పడితే వెంటనే హెల్ప్‌లైన్ 1098 శక్తి మహిళలకు చేరువగా 112, పోలీసు 100, సఖివన్‌స్టార్ సెంటర్ 181 నెంబర్లలో దేనికైనా ఫోన్ చేస్తే తక్షణం ఆప్రాంతానికి తమ టీం వెళ్లి సమస్య పరిష్క రిస్తుందన్నారు. తమకు తెలిపిన సమాచారం గోప్యంగా ఉంచు తామన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

### ఎస్‌ఎఫ్‌ఐ అధ్యక్షుడికి సీతారాం అభినందన

అనకాపల్లి: ఎస్‌ఎఫ్‌ఐ అనకాపల్లి డివిజన్ అధ్యక్షుడిగా నూతనంగా ఎన్నికైన పి. సాయి చంద్రశేఖర్ ను జనసేన పార్టీ నియోజకవర్గ నాయకులు కొణతాల సీతారాం ప్రత్యేకంగా అభినందించారు. పదవీ బాధ్యతలు స్వీకరించిన తర్వాత చంద్రశేఖర్ సోమవారం సీతారాంను మర్యాద పూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా సీతారాం మాట్లాడుతూ విద్యార్థుల సమస్యలపై నిరంతర పోరాటాలు చేయాలని పిలుపునిచ్చారు. తమ వంతు ఎలాంటి సహాయం అవసరమైనా చేస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో టి. గోపీనాథ్ నాయుడు, పి. హేమంత్, పి. రాజశేఖర్, హేమంత్, మహేశ్వర రెడ్డి పాల్గొన్నారు.

# గొప్పవాళ్లను స్ఫూర్తిగా తీసుకోవాలి : నల్లా పవన్‌కుమార్




అమలాపురం : చదువుకు పేదరికం అడ్డు రాదని, గొప్ప వాళ్లయిన వారిలో చాలా మంది పేదవారు ఉన్నారని, వాళ్లను స్ఫూర్తిగా తీసుకుని జీవితంలో అభివృద్ధి చెందాలని నల్లా ఛారి టబుల్ ట్రస్టు ఛైర్మన్ నల్లా పవన్‌కుమార్ సూచించారు. అమలాపురం మండలం ఎ.వేమ వరప్పాడు ఎంపియుపి స్కూల్‌లో ఏర్పాటు చేసిన తల్లిదండ్రుల సమావేశానికి ప్రధానో పాధ్యాయులు జహీరా బేగం అధ్యక్షత వహించ గా, ముఖ్యఅతిథిగా నల్లా పవన్‌కుమార్ హాజరై ప్రసంగించారు. ఈ పాఠశాలను తాను దత్తత తీసుకున్నానని, ఏ అవసరం వచ్చినా సహాయం చేస్తానని పేర్కొన్నారు. అనంతరం విద్యార్థులకు ట్రస్టు తరపున సమకూర్చిన బ్యాగ్‌లను అంద జేసారు. పాఠశాల ఉపాధ్యాయుడు ఎ.ఎస్.డి. ప్రసాదరావు మాట్లాడుతూ విద్యార్థులకు బెల్టు, టైలు, ఐడి కార్డులు కావాలని కోరగా, ప్రస్తుతం విద్యా సంవత్సరం ముగియనుండటంతో జూన్ నెలలో ప్రారంభం నాటికి సమకూరుస్తానని ప్రకటించారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎంసి ఛైర్మన్ వై.కృష్ణమోహన్, వైస్ ఛైర్మన్ మందా సుమ, ఆర్. మార్తాండ, ఎన్.చిట్టిబాబు, కేతా శ్రీనివాస్,రాయుడు సత్యం, గనిశెట్టి అరవింద్, అయ్యగారి కృష్ణసుందర్, ఉపాధ్యాయులు ఎన్. అరుణ, జి.ఎల్.కాంతం, జి.శోభ, ఎల్.ఎల్.నారా యుడమ్మ, గ్రామస్తులు పొలమూరి అంబేద్కర్, గన్నవరపు దుర్గ, కేతా దీవెనకుమారి, గన్నవరపు పార్వతి, పమ్మి దుర్గ తదితరులు పాల్గొన్నారు.

# చంద్రబాబు నాయుడుకి మద్దతుగా నిరసనలు



అన్నవరం: తూ.గో జిల్లా ప్రధానమంత్రి నరేంద్ర మోడీనిరంకుశ వైఖరికి నిరసనగా ప్రత్యేక హోదా ఆంధ్రుల హక్కు అనే నినాదంతో ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఢిల్లీలో చేపట్టిన ధర్మ పోరాట దీక్షకు మద్దతుగా తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యదర్శి వరుపుల రాజా పిలుపు మేరకు తూర్పు గోదావరి జిల్లా శంఖవరం మండలం కత్తిపూడి జాతీయ రహదాపై ప్రధానమంత్రి నరేంద్ర మోడీకి వ్యతి రేకంగా నినాదాలు చేస్తూ నల్ల దుస్తులు ధరించి నిరసన ప్రదర్శనలు చేపట్టారు.

ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ జిల్లా అధికార ప్రతినిధి పర్వత.సురేష్, తోటకూర. వీరబాబు శఖవరం మండలం అధ్యక్షులు బద్ది.రామారావు ఏఎమ్సీ చైర్మెన్ కొమ్ముల. కన్నబాబు, ప్రత్తిపాడు నియోజక వర్గ సిబియన్ ఆర్మీ కోఆర్డినేటర్ యాళ్ళ.జగదీష్, వెన్నా. శివ, శంఖవరం మండలం వైస్ ప్రెసిడెంట్ బొమ్మిడి సత్యనారాయణ రాజాల.చిట్టిబాబు, మడ్డు.వీర బాబు తదితరులు పాల్గొన్నారు.

# అభివృద్ధి పధంలో ఉత్తర నియోజకవర్గం

## ఎమ్మెల్యే పి.విష్ణు కుమార్ రాజు



కంచరపాలెం : అభివృద్ధి పధంలో ముందు వుండే విధంగా ఉత్తర నియోజకవర్గాన్ని తీర్చి దిద్దమని ఉత్తర నియోజకవర్గం ఎమ్మెల్యే పి.విష్ణు కుమార్ రాజు పెర్కొన్నారు. ఈమేరకు నియోజకవర్గం పరిధిలో సోమవారం పలు ప్రాంతాల్లో సిసి రోడ్లు, డ్రైనేజ్ నిర్మాణ పనులకు జీవీఎంసీ నిధులతో రూ 1 కోటి 34 లక్ష వ్యయముతో శంకు స్థాపన చేశారు. ఈ మేరకు 35,37 సంజీవయ్య కాలనీ, అరుంధతి నగర్, పెద కొత్తూరు శ్రీనివాస నగర్, శివలింగాపురం జీవీఎంసీ నిధులు తదితర ప్రాంతాల్లో ఈ కార్యక్రమాన్ని ప్రారంభం చేసారు. ఈ కార్యక్రములో ఈఈ నరసింహరావు ఏఈలు అప్పా రావు, వెంక టలక్ష్మి, 35వార్డ్ బీజేపీ అధ్యక్షుడు కే బద్రి, 37 వార్డ్ బీజేపీ అధ్యక్షుడు అరుణ్ బాబు, వార్డు బీజే పీ ప్రధాన కార్యదర్శి జామి శ్రీను, 35వార్డ్ బీజేపీ అధ్యక్షు రాలు చాగంటిలక్ష్మి మరియు స్థానికులు మహిళలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# పెద్దాపురం మహారాణి సత్రం ధర్మకర్తల మండలి ఏర్పాటు

పెద్దాపురం: పెద్దాపురం శ్రీరాజవత్సవాలు బుచ్చి సీతయ్యమ్మ జగపతి మహారాణి వారి సత్రం ధర్మకర్తల మండలి సత్రం ప్రాంగణంలో జరిగిన ప్రమాణ స్వీకారానికి మంత్రి చినరాజప్ప పాల్గన్నారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడు తూ మహారాణి వారి ఆశయాల మేరకు ప్రతినిత్యం బాటసారులకు పేద విద్యార్థులకు అన్నదాన కార్యక్రమం నిర్వహించడం ఆమె దయకు నిదర్శనమని అన్నారు. త్వరలో సత్రం ప్రక్కనున్న స్థలంలో కల్యాణమండపం ఏర్పా టుకు చర్యలు తీసుకుంటామని మంత్రి తెలిపారు. అనంతరం మహారాణి సత్రం నూతన ధర్మకర్తల చైర్మన్ తూతిక రాజును, మండలి సభ్యులను చైర్మన్ రాజా సూరిబాబురాజు అభినందించారు.

అనంతరం పాలకమండలి ఇఒ పులినారాయణమూర్తి పాలకమండలి చైర్మన్ తూతికరాజు, సభ్యులు రాజావత్సవాలు, రాజశేఖర జగపతి రాజు, డెక్కి నారాయణమూర్తి కడియం శ్రీను, కొల్లుబోయిన శ్రీనివాస్ యాదవ్, ఇంజుమళ్ళరాజు, కె వీరభద్రరావు, పాలకుర్తి సతీష్, ఆకాశపు కోటిబాబులచే ప్రమా ణ స్వీకారం చేయించారు. ఈ సమావేశంలో పలువురు ప్రముఖులు పాల్గొన్నారు.

# ఆధ్యాత్మికతతో జ్ఞాన బుద్ది వికసిస్తుంది : పీఠాధిపతి డా॥ ఉమర్ ఆలీషా



పిఠాపురం : ఆధ్యాత్మికతతో జ్ఞాన బుద్ది వికసిస్తుందని, ఆధ్యాత్మిక జ్ఞానంతో మానవత్వం వెల్లివిరుస్తుందని శ్రీ విశ్వ విజ్ఞాన విద్య ఆధ్యాత్మిక పీఠాధితిపతి డా॥ ఉమర్ ఆలీషా అన్నారు. పీఠం 119 వ వార్షిక జ్ఞాన మహాసభల ముగింపు సందర్భంగా సోమవారం పిఠాపురం - కాకినాడ రోడ్‌నందు గల నూతన ఆశ్రమ ప్రాంగణంలో జరిగిన సభలో ఆలీషా అనుగ్రహ భాషణ చేసారు. సక్రమమైన జ్ఞాన బుద్ధికి ముఖ్యమైనది ఆధ్యాత్మికత అని, అది మనలోని భావ కాలుష్యాన్ని, మాలిన్యాలను తొలగిస్తుందని అన్నారు. ఆధ్యాత్మిక శక్తిని పెంపొందించుకుంటే ఆత్మశుద్ధి కలుగుతుందని తెలిపారు. సభకు ముఖ్య అతిథిగా విచ్చేసిన సి.బి.ఐ. మాజీ జాయింట్ డైరెక్టర్ జె.డి. లక్ష్మీనారాయణ మాట్లాడుతూ గురువు తన శిష్యులకు ఆధ్యాత్మిక, తాత్విక జ్ఞానాన్ని అనునిత్యం అందిస్తూ తద్వారా మనం ప్రపంచాన్ని చూసే దృష్ఠికోణం మారుస్తున్నారని అన్నారు. ఈ పీఠంలో సభ్యులుగా మహిళలు అత్యధికంగా ఉండటం చాలా హర్షించతగ్గ విషయమని అన్నారు. ఆధ్యాత్మిక, సామాజిక సేవా కార్యక్రమాలతో విశ్వమానవ కళ్యాణానానికి పాటుపడుతున్న పీఠాధిపతి ఉమర్ ఆలీషాకు తన కృతజ్ఞతలు తెలియజేసారు. మాజీ మంత్రి పైడికొండల మాణిక్యాలరావు మాట్లాడుతూ విశ్వమానవ శ్రేయస్సుకై పరితపిస్తున్న పీఠాధిపతుల కృషి ప్రసంశనీయని అన్నారు. తదుపరి ఉమర్ ఆలీషా రూరల్ డెవలప్‌మెంట్ ట్రస్ట్ కార్యదర్శి పింగళి ఆనందకుమార్ ట్రస్ట్ వార్షిక నివేదిను సభకు వివరించారు. ఈ సందర్భంగా పిఠాపురం మాజీ శాసన సభ్యురాలు వంగా గీతా విశ్వనాధ్, కైండ్‌నెస్ సొసైటీ అధ్యక్షులు గట్టెం మాణిక్యాలరావు, వై.సి.పి.నాయకుడు కురు మళ్ళ రాంబాబు, విశాఖ జిల్లా గ్రంధాలయ సంస్థ చైర్మన్ తోట నగేష్, జనసేన నాయకులు జె.సి.హెచ్. వాసు, రోటరీ గోల్డెన్ జూబ్లీ క్లబ్ అధ్యక్షులు ముత్తా నవీన్, ఓంకార సత్రయాగం రూపకర్త తోట సుబ్బా రావు, యోగా గురువు వీర రాఘవులు, ఆచార్య డాక్టర్ గంగిశెట్టి లక్ష్మీనారాయణ తదితరులు పీఠాధిపతిని దర్శించుకున్నారు. సభలో పాల్గొనడానికి దేశ, విదేశాల నుండి విచ్చేసిన సభ్యులకు ఆశ్రమం వద్ద ఉచిత భోజన సౌకర్యాన్ని కల్పించారు. ఈ కార్యక్రమంలో పీఠం కన్వీనర్ పేరూరి సూరిబాబు, పీఠం మీడియా కన్వీనర్ ఆకుల రవితేజ తదితరులు పాల్గొన్నారు.



**సోమవారం ఎంవిపి రైతు బజారులో పంటలు పండించే విధానం మరియు శస్యరక్షణ, డ్రిప్ ఇరిగేషన్, స్పింకర్‌లతో పండించే విధానంపై అవగాహన సదస్సు ఉద్యానశాఖ అధికారి రాధిక మరియు హార్టీకల్చర్ కన్సెల్టెంట్ వై. నానాజీ, రైతుబజారు ఈఓ లింగమూర్తి, రైతులు తదితరులు పాల్గొన్నారు.**

# ధర్మ 'దీక్ష' సక్సెస్



**మొదటి పేజీ తరువాయి**

**మోదీ మాటల మనిషి..**

ప్రధాని మోదీకి గౌరవం ఇచ్చినా ఆయన నిలబెట్టుకోలేదు. చేసిన తప్పును సరిదిద్దుకోవాలని కేంద్రాన్ని కోరుతున్నా. మొత్తం 18 డిమాండ్లు నెరవేర్చాలి. మోదీని మించిన నటుడు దేశంలో మరొకరు లేరు. దేశ ప్రజలు పూర్తి మెజారిటీ ఇచ్చినా ఏం చేశారో ఆయన చెప్పాలి. దేవెగౌడ ప్రజల మనిషి.. మోదీ మాటల మనిషి. సభ ఖర్చుల కోసం డబ్బు ఎక్కడి నుంచి తెచ్చారని అడగడం దారుణం. గతంలో గుజరాత్‌లో ఏర్పాటు చేసిన సభలకు డబ్బు ఎక్కడిది? రఫేల్ వ్యవహారంలో మోదీ అనేక తప్పులు చేశారు.



**హోదా సాధించి తీరుతాం**

సీబీఐ, ఈడీ, సీవీసీ, ఐటీ సంస్థలను తప్పుదోవ పట్టించారు. 11 రాష్ట్రాలకు హోదా ఇచ్చాక మాకూ ఇవ్వాలని నిలదీశాం. ఏపీ భవన్‌లో తలపెట్టిన ప్రతి కార్యక్రమం జయప్రదం అయింది. మన దీక్ష పవిత్రమైంది. అందుకే అందరూ మద్దతు తెలిపారు. ఏపీకి జరిగిన అన్యాయాన్ని దేశవ్యాప్తంగా చాటిచెప్పాం.

ఎట్టి పరిస్థితుల్లోనూ ప్రత్యేకహోదా సాధించి తీరుతాం. మనోవేదనతో కొందరు ఆత్మహత్యలు చేసుకుంటున్నారు. ఆత్మహత్యలకు పాల్పడి కుటుంబాలను క్షోభకు గురిచేయవద్దు. హక్కుల సాధనలో రాజీలేని పోరాటం చేస్తాం. ఎవరూ అధైర్య పడొద్దు అని చంద్రబాబు అన్నారు.

వ్యక్తిగత దాడి మొదలు పెడితే
ముఖం ఎక్కడ పెట్టుకుంటారు?

ప్రధాని మోదీ పాలనలో ఈశాన్య రాష్ట్రాల ప్రజలు తిరగబడుతున్నారని చంద్రబాబు అన్నారు. తమిళనాడు రాజకీయాల్లో జోక్యం చేసుకుని అక్కడ ఇబ్బందులు పెట్టారని.. జమ్ముకశ్మీర్ ప్రజల మధ్య విద్వేషాలు సృష్టించారని ఆయన విమర్శించారు. సొంతపార్టీ భాజపాలో సైతం మోదీ గొడవలు పెట్టారన్నారు. మోదీకి కుటుంబం ఉంటే దాని విలువ



తెలిసేదని.. తాము కూడా వ్యక్తిగత దాడి మొదలుపెడితే ఆయన ముఖం ఎక్కడ పెట్టుకుంటారని చంద్రబాబు వ్యాఖ్యానించారు. మోదీ, అమిత్‌షా కలిసి దేశంలోని వ్యవస్థలను నాశనం చేస్తున్నారని మండిపడ్డారు. ప్రజల్ని ఇబ్బంది పెట్టి ఆనందపడుతున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. దేశాన్ని కాపాడుకోవాలనే తమ ఆశయ సాధనలో రాజీ లేదని.. రాష్ట్ర హక్కుల సాధనకు పట్టుదలతో పోరాటం చేస్తున్నామని చంద్రబాబు స్పష్టం చేశారు. మీరు భ్రష్టు పట్టించిన వ్యవస్థలు రేపు మీ మీదకే వస్తాయనే విషయాన్ని గ్రహించాలని మోదీని ఉద్దేశించి వ్యాఖ్యానించారు.

చంద్రబాబు కృషికి సహకరిస్తాం: మన్మోహన్

కేంద్రం తీరును నిరసిస్తూ చంద్రబాబు చేపట్టిన ధర్మపోరాట దీక్షకు మాజీ ప్రధాని మన్మోహన్‌సింగ్ సంఘీభావం తెలిపారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ.. భారత ప్రభుత్వం ఏపీకి పార్లమెంట్ సాక్షిగా హామీ ఇచ్చిందని, ప్రత్యేక హోదా హామీ కూడా పార్లమెంట్ సాక్షిగా ఇచ్చిందేనని చెప్పారు. ఇచ్చిన హామీలను నెరవేర్చాల్సిన బాధ్యత ప్రభుత్వంపై ఉందన్నారు.



విభజన హామీలకు అప్పుడు అన్ని పార్టీలు ఆమోదం తెలిపాయన్నారు. ప్రత్యేక హోదా సాధించుకోవడానికి చంద్రబాబు చేస్తున్న కృషికి అందరం సహకరిస్తామని తెలిపారు.

బాబు వెంట మేముంటాం: ములాయం

ప్రత్యేక హోదా, విభజన హామీల అమలు కోసం ముఖ్యమంత్రి చంద్రబాబు చేపట్టిన ధర్మపోరాట దీక్షకు సమాజ్‌వాదీ పార్టీ వ్యవస్థాపకుడు ములాయం సింగ్ యాదవ్ మద్దతు తెలిపారు. చంద్రబాబు చేపట్టిన దీక్షకు సంఘీభావం తెలుపుతున్నామన్నారు. ఏపీ ప్రజలకు ఇచ్చిన హామీలు నెరవేర్చాల్సిన బాధ్యత కేంద్రంపై ఉందని చెప్పారు. చంద్రబాబు వెంట తామంతా ఉంటామని ప్రకటించారు. చంద్రబాబు ఏ కార్యక్రమం చేపట్టినా ఎస్పీ ఆయన వెంటన నడుస్తోందన్నారు. చంద్రబాబు వెంట రైతులు, పేదలు, అన్ని వర్గాల ప్రజలు ఉన్నారని చెప్పారు. వారు న్యాయం కోసం పోరాడతారని, అవసరమైతే తిరగబడతారని హెచ్చరించారు.

**మీ దారుణాలపైనే మా ధర్మపోరాటం: రామ్మోహన్ నాయుడు**

'ఏపీకి తీరని ద్రోహం చేశారు. వెనుకబడిన జిల్లాలకు డబ్బులిచ్చి వెనక్కి తీసుకున్నారు. అమరావతిలో రాజధాని నిర్మాణానికి కేవలం రూ.1.500 కోట్లు ఇచ్చి చేతులు దులిపేసుకున్నారు. ఆ డబ్బులతో ఏ రాజధాని కట్టొచ్చో చెబితే మేం సంతోషిస్తాం. ఇదేం తీరు. ఇదేం పద్ధతి' అంటూ కేంద్ర ప్రభుత్వ తీరుపై టీడీపీ ఎంపి రామ్మోహన్ నాయుడు నిప్పులు చెరిగారు. ఏపీ కోసం చంద్రబాబు మాట్లాడితే, దానికి ప్రధాని మోదీ సమాధానం చెప్పకుండా వ్యక్తిగత విమర్శలు చేయడం దారణమని, అసలు చేయాల్సిన సాయం చేస్తే 'ధర్మపోరాటం' వరకూ ఎందుకు వెళ్తాం? అని ఆయన కేంద్రాన్ని నిలదీశారు. ఏపీకి జరుగుతున్న అన్యాయంపై లోక్‌సభలో రామ్మోహన్‌నాయుడు మాట్లాడుతూ, రాజకీయ కక్షతోనే ఇచ్చిన డబ్బులు కూడా వెనక్కి తీసుకున్న ఘనత మోదీ సర్కార్‌కే దక్కుతుందంటూ నిప్పులు చెరిగారు.

ఏం చెప్పారు? ఏం చేశారు?

'నాలుగున్నరేళ్లుగా ఆంధ్రప్రదేశ్‌కు తీరని అన్యాయం చేస్తూనే ఉన్నారు. రైల్వే జోన్ ఇస్తామన్నారు. ఆ ఊసే లేదు. దీనికోసం కనీసం ఒక్క మీటింగ్ కూడా పెట్టలేదు. వెనుకబడిన జిల్లాలకు రూ.350 కోట్లు అకౌంట్లో వేసి...ఆ తర్వాత వెనక్కి తీసేసుకున్నారు. ఇంతకంటే దారణం ఏమైనా ఉంటుందా?' అని రామ్మోహన్ నాయుడు ఆవేదన వ్యక్తం చేశారు. అమరావతిలో రాజధాని కోసం కేంద్రం కేవలం రూ.1,500 కోట్లు ఇచ్చి చేతులెత్తేసింది. ఆ డబ్బులతో ఎలాంటి రాజధాని కట్టాలి? పటేల్ విగ్రహానికి వేల కోట్లు ఇచ్చి, అమరావతిని పట్టించుకోరా?. మా చంద్రబాబు మీద ఉన్న నమ్మకంతోనే రైతులు 35వేల ఎకరాలు రాజధాని కోసం స్వచ్ఛందంగా ఇచ్చారు. అది మా నాయకుడి స్థాయి...అని రామ్మోహన్ నాయుడు అన్నారు.

## చిత్రభాను

# అర్జున్‌రెడ్డి తమిళ రీమేక్‌లో..?



సైరాట్ రీమేక్ ధడక్ చిత్రం ద్వారా బాలీవుడ్‌లో తెరంగేట్రం చేసిన శ్రీదేవి పెద్ద కుమార్తె జాన్వీ కపూర్ మరో రీమేక్ సినిమాలో నటించనుందని తెలిసింది. తెలుగులో సంచలన విజయం సాధించిన చిత్రం అర్జున్‌రెడ్డి. ఈ సినిమాను తమిళ, హిందీ భాషల్లో రీమేక్ చేస్తున్నారు. తమిళంలో విక్రమ్ తనయుడు ధ్రువ్‌ను హీరోగా పరిచయం చేస్తూ వర్మ పేరుతో రూపొందుతున్న రీమేక్‌ని చిత్ర బృందం రద్దు చేసింది. దర్శకుడు బాలకు, చిత్ర బృందానికి మధ్య సృజనాత్మక విబేధాల కారణంగా ఈ చిత్రాన్ని రద్దు చేస్తున్నామని, మరో దర్శకుడితో చిత్రాన్ని మళ్లీ కొత్తగా నిర్మిస్తామని చిత్ర నిర్మాతలు ఇటీవల ప్రకటించారు. ఈ చిత్రంలో షాలిని పాండే పోషించిన పాత్రలో జాన్వీ కపూర్, జియా శర్మ పాత్రలో మేఘా చౌదరి నటించనున్నట్లు తమిళ చిత్ర వర్గాల సమాచారం. ప్రేమకథా చిత్రాల స్పెషలిస్ట్ గౌతమ్ మీనన్ ఈ రీమేక్‌కు దర్శకత్వం వహించే అవకాశం వుందని, ఇప్పటికే హీరో విక్రమ్ ఆయనను సంప్రదించారని, గౌతమ్ మీనన్ కూడా ఈ సినిమా విషయంలో సుముఖంగా వున్నారని వార్తలు వినిపిస్తున్నాయి. దీనిపై చిత్ర బృందం అధికారిక ప్రకటన వెలువడాల్సి వుంది.

వర్మ సినిమా నుంచి స్వచ్ఛందంగానే తప్పుకున్నానని దర్శకుడు బాల పత్రికా ప్రకటన ద్వారా వెల్లడించారు. చిత్ర నిర్మాతలతో సృజనాత్మకమైన విభేదాల కారణంగానే తాను ఈ సినిమా నుంచి తప్పుకుంటున్నానని, ధ్రువ్ కెరీర్ దృష్ట్యా ఇంతకంటే ఈ విషయంపై ఏమీ మాట్లాడలేనని స్పష్టం చేశారు.

# ప్రియాంక అన్‌ఫినిష్డ్



మిస్ వరల్డ్ టైటిల్ విజేతగా తన ప్రయాణాన్ని ప్రారంభించిన ప్రియాంకచోప్రా హిందీ చిత్రసీమలో అగ్ర నాయికగా పేరు తెచ్చుకుంది. ఆపై హాలీవుడ్‌లో అదృష్టాన్ని పరీక్షించుకుంటూ అక్కడ కూడా విజయకేతనాన్ని ఎగరేసింది. ఇటీవలే హాలీవుడ్ నటుడు, గాయకుడు నిక్‌జోనస్‌ను పెళ్లాడిన ఈ సొగసరి ప్రస్తుతం వరుస ప్రాజెక్ట్‌లతో బిజీగా ఉంది. అయితే విరామ సమయాల్లో ఈ అమ్మడు తన జీవితంలోని ముఖ్యఘట్టాల్ని పొందుపరుస్తూ ఓ పుస్తకాన్ని రాస్తున్నదట. ప్రియాంక జీవన గమనంలో మరపురాని జ్ఞాపకాలకు అక్షరరూపమిదని, ఎవరికి తెలియని ఎన్నో విషయాలు ఇందులో ఉంటాయని ప్రియాంక సన్నిహితులు పేర్కొన్నారు. అన్‌ఫినిష్డ్ అనే శీర్షికతో ఈ పుస్తకం రాబోతున్నదని సమాచారం. ప్రముఖ పబ్లిషింగ్ సంస్థ ఈ పుస్తక ముద్రణ బాధ్యతల్ని తీసుకుందని తెలిసింది.

# నల్లని నయన



పాత్రల పరంగా ప్రయోగాలు చేయడం నయనతారకు కొత్తేమీ కాదు. పలు సినిమాల్లో సవాళ్లతో కూడిన విభిన్నమైన పాత్రలతో నటిగా ప్రతిభను చాటుకున్న ఆమె తమిళ చిత్రం ఐరా కోసం తొలిసారి ద్విపాత్రాభినయం చేస్తున్నది. మహిళల పట్ల సమాజంలో కొనసాగుతున్న లింగ వివక్ష నేపథ్యంలో సందేశాత్మక కథాంశంతో దర్శకుడు సర్జున్ ఈ సినిమాను తెరకెక్కిస్తున్నారు. ఇందులో భవానీ అనే పాత్రలో నలుపు వర్ణశరీర ఛాయ కలిగిన పల్లెటూరి అమ్మాయిగా నయనతార డీ గ్లామర్ పాత్రలో కనిపిస్తున్నది. ద్విపాత్రాభినయం కావడంతో రెండు పాత్రల మధ్య వైవిధ్యత ఉంటే బాగుంటుందనే ఆలోచనతో నలుపు రంగులో కనిపించాలని నయనతార నిర్ణయించుకున్నట్లు సమాచారం. ప్రత్యేకంగా బ్లాక్ కలర్ మేకప్‌తో పాత్ర కోసం సన్నద్ధమవడానికి ప్రతిరోజు రెండు, మూడు గంటల సమయం పట్టేదని, అలంకరణలేవి లేకుండా సాధారణంగా ఈ పాత్రను తెరపై ఆవిష్కరించాలనే ఆలోచన మొత్తం ఆమెదేనని తెలిసింది.

# మహేష్ వినమ్రత



టాలీవుడ్‌లో చూడముచ్చటైన జంటగా పేరుతెచ్చుకున్నారు మహేష్‌బాబు, నమ్రత శిరోద్కర్ దంపతులు. వీరిద్దరి అన్యోన్యతను చూసిన వారంతా మేడ్ ఫర్ ఈచ్ అదర్ అంటూ ప్రశంసలు కురిపిస్తుంటారు. ఆదివారంతో మహేష్, నమ్రతల పెళ్లై పధ్నాలుగు వసంతాలు పూర్తయ్యాయి. వివాహ వార్షికోత్సవం సందర్భంగా భార్య నమ్రతతో దిగిన ఓ ఫొటోను ట్విట్టర్ ద్వారా అభిమానులతో పంచుకున్నారు మహేష్‌బాబు. మధురమైన జ్ఞాపకాలు..హ్యాపీ యానివర్సరీ మై లవ్ అంటూ వ్యాఖ్యను జోడించారు. ఈ ఫొటోలో మహేష్‌బాబు, నమ్రత చిరునవ్వులు చిందిస్తూ ఆనందభరితులవుతున్నారు. ప్రస్తుతం ఈ ఫొటో సామాజిక మాధ్యమాల్లో అందరిని ఆకట్టుకుంటున్నది. అందమైన జంటకు పెళ్లి రోజు శుభాకాంక్షలంటూ అభిమానులు అభినందనలతో ముంచెత్తుతున్నారు.

# యజ్ఞ యాగాదులతోనే ప్రకృతి సమతుల్యత

- పునఃప్రతిష్ఠా విగ్రహాలకు అధివాసములు
- దాసాంజనేయ స్వామి వారికి పంచామృతాభిషేకము
- అష్టాబంధన మహా కుంభాభిషేకానికి హాజరైన భగవత్ ఆశ్రమ్ (రుషీకేష్)
- భక్తులకు అలరిస్తున్న పలు సంస్కృతిక కార్యక్రమాలు





విశాఖ సిటీ : ప్రకృతి వైపరీత్యాలనుంచి అమ్మ దయతో అందరినీ కాపాడుతుంది. అమ్మకు ప్రీతికరంగా శారదాపీఠంలో రెండోరోజు క్రతువులో భాగంగా సోమవారం అష్టాబంధన మహాకుంభాభీషేక మహెూత్సవం ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా షణ్మత స్థాపనాచార్య జగద్గురు శంకరాచార్య విశాఖ శ్రీ శారదాపీఠధిపతి స్వరూపానందేంద్ర సరస్వతి మహాస్వామి సమక్షంలో ఉత్తర పీఠాధిపతి బాలస్వామి ఆధ్వర్యంలో ఈ ఉత్సవాలు ఘనంగా నిర్వహించబడుతున్నాయి.

ఈ సందర్భంగా శ్రీ చరణులు మాట్లాడుతూ అమ్మదయ ఉంటే అన్ని గ్రహ దోషాలు తొలగిపోతాయని అన్నారు. అందుకే పీఠప్రాంగణంలో ఉదయం గోపూజతో ప్రారంభమై గురువందనం, యజ్ఞశాలలో ప్రాతఃకాల అర్చన, జప, తప హెూమాదులుతోపాటుగా పునఃప్రతిష్ఠా విగ్రహాల కు క్షీరాధివాసం, పంచగవ్యాధివాసము మరియు పంచామృతాధివాసము పండితులు నిర్వహించినట్లు తెలిపారు. వీటితోపాటుగా పీఠప్రాంగణంలో నెలకొని ఉన్న శ్రీ దాసాంజనేయ స్వామి విగ్రహానికి విశేష పంచామృతాభిషేకం జరిగింది.

అలాగే శ్రీ దాసాంజనేయ స్వామి వారి మంత్రానుష్టానము, మన్యసూక్తము, పాసుపత హవనము జరిగింది.

భక్తులందరూ అష్టైశ్వర్యాలతో, సుఖసంతోషాలతో ఉండాలని, లోక కల్యాణార్థం ఇలాంటి కార్యక్రమాలు శ్రీ శారదా పీఠం నిర్వహించడం జరుగుతోందని తెలిపారు.

రాబోయే కాలంలో అన్ని గ్రహాలు అనుకూలించాలని, భగవంతుడి అనుగ్రహం ఈ దేశానికి, రాష్ట్రానికి కలగాలని, ప్రకృతి వైపరీత్యాలతో రాష్టానిన కాపాడడానికి ప్రకృతీష్టిని శ్రీ శారదా పీఠంలో గుంటూరు రామాయాజి నేతృత్వంలో నిష్ణాతులైన పండితులచే నిర్వహింపబడుతోందన్నారు. అలాగే గుంటూరు జిల్లా శ్రీ శారదాపీఠం కన్వీనర్ మరియు విరంచి ఫ్యాషన్స్ అధినేత అయిన మర్రిరెడ్డి రామకృష్ణారెడ్డి దంపతులు సుమారుగా కేజీ బంగారముతో చేయించిన బంగారు కిరీటాన్ని అమ్మవారికి సోమవారం ఉదయం అలంకరించి ప్రత్యేక పూజలు గావించారు.

ఈ అష్టాబంధన మహాకుంభాభిషేక మహత్సవములో రుషీకేష్ నుంచి భగవత్ ఆశ్రమ్ వచ్చి పాల్గొన్నారు. సాయంత్రం జరిగిన సాంస్కృతిక కార్యక్రమాలలో పూజ్య స్వామీజీ కళాతపస్వి ఐవిఎల్ శాస్త్రిని సంగీత శాస్త్ర విశారదః అనేబిరుదుతో సత్కరించారు. అనంతరం ఐవిఎల్ శాస్త్రి కుమార్తె అయిన జి. శారదా సుబ్రహ్మణ్యం గారిచే బృందం గానకచేరి నిర్వహింపబడింది.

ఈ కార్యక్రమాలలో ప్రముఖ వ్యాపారవేత్త తిరుపతిరెడ్డి మరియు పలువురు వ్యాపారవేత్తలు, పారిశ్రామికవేత్తలతో పాటుగా అనేక మంది భక్తులు పాల్గొని తీర్థ ప్రసాదాలు స్వీకరించారు. పై కార్యక్రమాలను ట్రస్టీలు డి. నరసింహారెడ్డి, ఎన్.సుబ్బారావు, ఎల్. శరత్ బాబు, ఆర్. శ్రీనివాస్, చాగంటి ప్రకాశరావు, ధర్మాదికారి కామేశ్వర శర్మ మరియు శారదాపీఠం తూర్పు గోదావరి కన్వీనర్ చాగంటి సూరిబాబు తదితరులు పర్యవేక్షించారు.



**రాజశ్యామల అమ్మవారి సేవలో చొక్కాకుల**

*శ్రీమత్ పరమహంస పరివ్రాజకాచర్య శ్రీ జగద్గురు శంకరాచార్య సాంప్రదాయ విశాఖ శ్రీ శారదా పీఠాధిపతులు స్వరూపానందేంద్ర సరస్వతి మహాస్వామి వారి పర్యవేక్షణలో నిర్వహిస్తున్న అష్టబంధన మహా కుంభాభిషేక మహోత్సవంలో పాల్గొని రాజశ్యామల అమ్మవారి దర్శన అనంతరం మహాస్వామి వారి ఆశీస్సులు పొందుతున్న వైయస్సార్ సీపీ విశాఖపట్నం జిల్లా మాజీ అధ్యక్షుడు చొక్కాకుల వెంకటరావు, సబ్బవరం మండలం అంతకాపల్లి మాజీ సర్పంచ్ చొక్కాకుల గోవింద్.*



## శారదా కుంభకోణం కేసులో సుప్రీం కీలక నిర్ణయం

దిల్లీ: శారదా కుంభకోణం కేసుకు సంబంధించి కేంద్ర దర్యాప్తు సంస్థ(సీబీఐ) చేపడుతోన్న దర్యాప్తును పర్యవేక్షించడానికి సుప్రీం కోర్టు అంగీకరించలేదు. పశ్చిమ బంగ ముఖ్యమంత్రి మమతా బెనర్జీ హయాంలో రాష్ట్రంలో చోటుచేసుకున్న చిట్‌ఫండ్ కుంభకోణంపై సుప్రీం కీలక నిర్ణయం తీసుకుంది. ఈ కేసును సీబీఐ దర్యాప్తు చేస్తుందని సుప్రీం 2013లోనే స్పష్టం చేసింది. అయితే తాజాగా కొందరు ఇన్వెస్టర్లు సీబీఐ విచారణను పర్యవేక్షించాలంటూ సుప్రీంలో దాఖలు చేసిన పిటిషన్‌ను ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ రంజన్ గొగొయ్ నేతృత్వంలోని ఇద్దరు సభ్యుల ధర్మాసనం తోసిపుచ్చింది. ఈ విచారణను పర్యవేక్షించడానికి ఎటువంటి పర్యవేక్షణ కమిటీని ఏర్పాటు చేయం అని ధర్మాసనం పేర్కొంది.

## శీరం పైడిరాజు సేవలు మరువలేమని : గణబాబు



ములగాడ : పారిశ్రామిక ప్రాంతం 46 వార్డు గుల్లలపాలెం దివంగత శీరం పైడిరాజు జ్ఞాపకార్థం ఈ ప్రాంతంలో అగ్ని కుల క్షత్రియ సామాజిక భవనాన్ని పశ్చిమ నియోజకవర్గ శాసన సభ్యులు గణబాబు చేతుల మీదుగా ప్రారంభిం చారు. ముందుగా పైడిరాజు చిత్రపటానికి పూలమాలవేసి నివాళులు అర్పించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ శీరం పైడిరాజు హయాంలోనే ఈ సామాజిక భవన నిర్మాణానికి ఎనిమిది లక్షల రూపాయలు నిధులు కేటాయించామని ఈరోజు పైడిరాజు జ్ఞాపకార్థం తో ఈ భవన ప్రారంభోత్సవాన్ని చేయడం చాలా ఆనందంగా ఉందని ఈ ప్రాంతంలో ఉన్న వారందరికీ ఆయన అన్ని సేవలు అందించేవారని ఈరోజు ఇలాంటి వ్యక్తి మనమధ్య లేకపోవడం బాధాకరమైన విషయ మని ఆయన చేసిన సేవలను కొనియాడారు. ఈ కార్యక్రమంలో తెదేపా నాయకులు పైడిరాజు తనయుడు శీరం నరేంద్ర కొత్తపల్లి ప్రభావతి పోతా బత్తుల శ్రీను అప్పారావు నర్సింగ్ రావు నగేష్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రతి పౌరుడు బడ్జెట్ వల్ల లాభం పొందుతాడు..

న్యూదిల్లీ: దేశంలోని అన్ని ప్రాంతాల అభివృద్ధిని దృష్టిలో పెట్టుకుని తాము తాత్కాలిక బడ్జెట్ ప్రవేశపెట్టామని కేంద్ర తాత్కాలిక ఆర్థిక శాఖ మంత్రి పీయూష్ గోయల్ తెలిపారు. దేశంలోని ప్రతి పౌరుడు దీనివల్ల లాభం పొందుతాడని అన్నారు. సోమవారం ప్రతిపక్ష నేతల నినాదాల మధ్యే తాత్కాలిక బడ్జెట్‌కు లోక్‌సభ ఆమోదం తెలిపింది.

ఈ సమయంలో కాంగ్రెస్, వామపక్ష పార్టీలు వాకౌట్ చేశాయి. ఈ సందర్భంగా గోయల్ ప్రసంగిస్తూ... చిన్న, సన్నకారు రైతులు లబ్ధి పొందేలా బడ్జెట్‌లో కేటాయింపులు చేశాం. ప్రధాన మంత్రి కిసాన్ సమ్మాన్ నిధి యోజన ద్వారా 12 కోట్ల రైతులు ఏడాదికి రూ.6,000 పొందు తారు. మూడు వాయిదాల్లో నేరుగా వారి బ్యాంకు ఖాతాల్లో డబ్బు వేస్తాం. డిసెంబరు 1, 2018 నుంచే ఈ పథకం అమల్లోకి వస్తోంది. రూ.75,000 కోట్లు ఖర్చవుతాయి అని వ్యాఖ్యానించారు.

### అంతరాష్ట్ర సాంస్కృతికోత్సవానికి

## ఎస్ఎఫ్ఎస్ స్కూల్ విద్యార్థులు



విశాఖపట్నం : ఒడిస్సాలోని డియోగర్ (సంబల్‌పూర్)లో పర్యాటకశాఖ ఆధ్వర్యంలో ఈనెల 13వతేదీ నుంచి మూడు రోజులపాటు జరిగే అంతరాష్ట్ర సాంస్కృతికోత్సవానికి సీతమ్మధార ఎస్ఎఫ్ఎస్ స్కూల్ విద్యార్థులు ముగ్గురు హాజరవుతున్నారని స్కూల్ ప్రిన్సిపాల్ రెవరెండ్ ఫాదర్ ఇన్నారెడ్డి పేర్కొన్నారు. స్కూల్ ఆఫ్ థియేటర్ ఆర్ట్స్ సంస్థ ద్వారా హాజరవుతున్న జిల్లా బృందంలో ఆర్.హర్షితా, టీనా, వి.నైనిత, జి.డింపుల్‌లు స్థానం సంపాదించారన్నారు. ఈ ముగ్గురు గతంలో కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల ఆధ్వర్యంలో నిర్వహించిన పలు సాంస్కృతిక ఉత్సవాల్లో పాల్గొని జిల్లాకు, ఎస్ఎఫ్ఎస్ స్కూల్‌కు పేరు ప్రతిష్టలు తెచ్చారన్నారు. మూడు రోజులు పాటు ఒడిస్సా ప్రభుత్వం అత్యంత ఘనంగా 'ప్రధాన్ ఫట్ ఉత్సవ్-2019' పేరిట నిర్వహిస్తున్న ఈ కార్యక్రమంలో కొరియోగ్రాఫర్ ఆర్.నాగరాజ్ పట్నాయక్ రూపొందించిన గిరిజన సాంప్రదాయ నృత్యాలను ఈ ముగ్గురూ ప్రదర్శిస్తారన్నారు. రాష్ట్ర, జాతీయ స్థాయి సాంస్కృతిక ఉత్సవాల్లో పాల్గొంటూ అత్యంత ప్రతిభ కనబరుస్తున్న టీనా, నైనిత, డింపులను సోమవారం స్కూల్ ఉపాధ్యాయులు, జిల్లా విద్యాశాఖాధికారి బి.లింగేశ్వరరెడ్డిలు అభినందించినట్లు ఇన్నారెడ్డి పేర్కొన్నారు.

### వరల్డ్‌కప్ జట్టులో

## రహానె, విజయ్‌శంకర్‌కు చోటు?

### చీఫ్ సెలక్టర్ ఎమ్మెస్కే ప్రసాద్

ముంబయి: క్రికెట్ అభిమానులందరూ ఎప్పుడెప్పుడా అని ఎదురు చూస్తున్న ప్రపంచ కప్ టోర్నీ మరో రెండు నెలల్లో ప్రారంభం కానుంది. ఇందులో భాగంగా ఈ టోర్నిలో పాల్గొనే టీమిండియా జట్టును కూర్చేందుకు ఇటు సెలక్షన్ కమిటీ, బీసీసీఐ కసరత్తులు ప్రారంభించాయి. ఏప్రిల్ 23లోపు టీమిండియా జట్టును ప్రకటించాల్సి ఉండటంతో సెలక్షన్ కమిటీ ఆటగాళ్ల ప్రతిభను జల్లెడ పడుతోంది. ఈక్రమంలో ప్రపంచకప్‌లో పాల్గొన బోయే భారత జట్టులో అజింక్య రహానె, రిషభ్ పంత్, విజయ్ శంకర్‌లకు చోటు లభించే అవకాశాలు ఉన్నాయని చీఫ్ సెలక్టర్ ఎమ్మెస్కే ప్రసాద్ నర్మగర్భంగా వెల్లడించారు.

తనకు వచ్చిన అవకాశాలను విజయ్ శంకర్ బాగా ఉపయోగించుకుంటున్నాడు. ఇప్పటి వరకు అతడి ప్రతిభ బాగానే ఉంది. గత రెండేళ్లుగా అతడిని ఇండియా ఏజట్టులో చూస్తునే ఉన్నాం. ప్రపంచకప్ ఆడబోయే జట్టులో అతడు ఏ స్థానంలో సరిపోతాడో చూడాలి. అజింక్య రహానె గతేడాది ఫిబ్రవరిలో దక్షిణాఫ్రికాతో వన్డేలు ఆడాడు. వరల్డ్‌కప్‌లో భారత జట్టు ఓపెనర్ల జాబితాలో ఇతడిని మూడో ఆప్షన్‌గా ఎంచుకున్నాం. ప్రపంచకప్‌లో రహానెను ఆడించే అవకాశాలు పుష్కలంగా ఉన్నాయి. ఇక పంత్ విషయానికొస్తే అతడిని నిస్సందేహంగా వరల్డ్‌కప్ జట్టులోకి తీసుకోవచ్చు. గత ఏడాది కాలంగా అతడు అద్భుతమైన ప్రతిభ కనబరుస్తున్నాడు. అనతి కాలంలో పంత్ ఆటలో పరిణతి చెందాడు. అందుకే అతనికి అవకాశం ఇవ్వాలనుకుంటున్నాం అని తెలిపారు.

ఇటీవల న్యూజిలాండ్‌తో జరిగిన టీ20ల్లో విజయ్‌శంకర్ మంచి ప్రదర్శనే చేశాడు. మరోవైపు అజింక్య రహానె సైతం ఇండియా ఏలో 11 ఇన్నింగ్స్‌లో 597 పరుగులు చేశాడు. మరోవైపు రిషభ్ పంత్ సైతం న్యూజిలాండ్‌తో జరిగిన టీ20 సిరీస్‌లో మంచి పరుగులే చేశాడు.




VIJAYABHANU - Visakhapatnam
Editor : B. Chandra Sekhar, Printed and Published by him on behalf of **VIJAYABHANU PUBLICATIONS PVT. LTD.,** Published and Printed at **VIJAYABHANU PRESS,** D.No. 9-3-17, Pithapuram Colony, Visakhapatnam - 530 003.
R.N.I. No. 32157/77. Postal Regd. No. J/VM-RNP/32 ☆ Phone : 2564353, Fax : 0891-2569004 ☆ e-mail: vijayabhanudaily@gmail.com